# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :31 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శనివారం 29-03-2025 | పేజీలు:4 వెల: 2.00


## గ్రామీణ వైద్యుల వ్యాపార దృష్టి ...

నిజామాబాద్,ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేస్తున్న ఆర్ఎంపిలు ప్రజల ప్రాణాలదీమదకు తెస్తున్నారు.ప్రాథమిక చికిత్సల వరకు వారు బాగానే పనిచేస్తున్నారు. సకాలంలో వైద్యం అందించి ప్రాణాలు కాపాడుతున్నారు. అయితే కాసుల కక్కుర్తితో వచ్చీరాని వైద్యం చేయడం, సమీప ఆస్పత్రుకలు బ్రోకర్లుగా మారి పేదలను వంచిస్తున్నారు. ఇలా తమకు తోచిన విధంగా ప్రైవేట్ డాక్టర్లు దందాలకు తెరలేపారు. వేలాది రూపాయలు వైద్యం పేరిట దోచుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. మరోవైపు ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం చెబుతోంది. ఈ దశలో జిల్లాల్లో కూడా ఆస్పత్రుల తీరుపై విమర్శలు వస్తున్నాయి. అక్రమంగా నిర్వహిస్తున్న క్లినిక్‌లపై జిల్లా వైద్యాధికారులు గతంలో ఓమారు మెరుపుదాడులు చేశారు. పలువురు ఆర్ఎంపీలు దవాఖానలు ఏర్పాటు చేసి వైద్యం చేస్తుండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా క్లినిక్‌లను మూసి వేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## మెట్రో ఎండీ అవుట్.. 6వేల మందిపై వేటు.. రేవంత్ సర్కార్ సంచలనం




హైదరాబాద్, ఒకరు ఇద్దరు కాదు. పదులు వందలు కూడా కాదు. వేలు.. ఏకంగా 6వేల 729 అధికారులపై తెలంగాణ సర్కారు వేటు వేసింది. ఈ లిస్ట్‌లో మెట్రో రైల్ ఎంపీ NVS రెడ్డి, యాదగిరిగుట్ట ఆలయ వైస్ చైర్మన్ జి.కిషన్‌రావు, కన్సల్టెంట్ ఇంజినీరు BLN రెడ్డి తదితర బడా ఆఫీసర్లు ఉన్నారు. వీరితో పాటు 10 మంది ట్రాన్స్‌కో, జెన్‌కో డైరెక్టర్లునూ రిమూవ్ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి నెలాఖరుకల్లా అందరినీ తొలగించాలని ఆదేశించారు. అయితే.. వేటు పడిన వారంతా కాంట్రాక్ట్ ఉద్యోగులే కావడం ఆసక్తికరం.

ఎందుకు వేటు వేశారంటే..

రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక ప్రభుత్వం పాలనా పరంగా తీసుకున్న అతిపెద్ద సంచలన నిర్ణయం ఇదేనని చెప్పాలి. రిటైర్మెంట్ అయ్యాక కూడా కాంట్రాక్టు పద్ధతిలో కొనసాగుతున్న వారందరికీ చెక్ పెట్టాలని సర్కారు డిసైడయ్యింది. అలా పదవీ విరమణ తర్వాత కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగం చేస్తున్న 6,729 మందిని ఐడెంటిఫై చేసింది. ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఒక్కసారిగా ఆ వేలాది మంది కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌పై వేటు వేసింది ప్రభుత్వం. ఖాళీ అయిన ఆ స్థానాల్లో వెంటనే సర్వీస్‌లో ఉన్న ఉద్యోగులను నియమించాలని ఆదేశించింది రేవంత్ సర్కార్.

కీలక విభాగాల్లో.. కీలక పదవుల్లో..

మునిసిపల్ శాఖలో 177 మంది అధికారులు కాంట్రాక్ట్ పద్ధతిలో కొనసాగుతున్నారు. వీరంతా ఇక ఇంటికే. GHMC, HMDA, హైదరాబాద్ వాటర్‌వర్క్స్, మెట్రోరైల్, రెరా, మెప్మా, KUDA, YTDA.. ఇలా పలు శాఖల్లో పనిచేస్తున్న రిటైర్డ్ IASలు, RDOలు, DFOలు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు ఉన్నారు. ఆ లెక్క 6వేల 729 గా తేలింది. సర్వీస్‌లో ఉన్నవారిని తీసుకోకుండా.. ఇలా రిటైర్ అయిన వారిని భారీ వేతనాలు చెల్లించి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా నియమించడం ఏంటని సీఎం రేవంత్ రెడ్డి మొదటినుంచీ తప్పుపడుతూనే ఉన్నారు. ఇన్నాళ్లకు ఆయా ఆఫీసర్లపై వేటు పడింది.

15 ఏళ్లు పదవిలో.. మెట్రో ఎండీ తొలగింపు..

మెట్రో ఎండీ NVS రెడ్డిని తొలగించడం మొత్తం జాబితాలోకే సంచలన నిర్ణయం. మెట్రో ప్రాజెక్టు మొదలైనప్పటి నుంచీ.. 2007 నుంచీ ఆయన ఎండీగా కొనసాగుతున్నారు. వైఎస్సార్ హయాంలోనే నియమితులయ్యారు. ప్రభుత్వాలు మారినా.. దాదాపు 18 ఏళ్లుగా మెట్రో బాస్‌గా చెలామణి అయ్యారు. ఏ అధికారి కూడా ఇంత సుదీర్ఘ కాలం ఎండీగా ఉండటం సమంజసం కాదని.. అందులోనూ కాంట్రాక్ట్ బేస్డ్ మీద పని చేయడం మంచిది కాదని.. ప్రభుత్వం భావించినట్టుంది. ప్రస్తుతం మెట్రోను హైదరాబాద్ నలువైపులా విస్తరించే ప్రాజెక్ట్ చేపట్టింది సర్కారు. అందుకే, సర్వీస్‌లో ఉన్న అధికారినే మెట్రో ఎండీగా నియమించబోతోంది. ఇక NVS రెడ్డికి మెట్రోతో ఉన్న అనుబంధం ముగిసిపోయినట్టే.

లక్షల్లో వేతనాలు.. ఖజానాకు తూట్లు?

అటు, యాదగిరిగుట్ట ఆలయ వైస్ చైర్మన్ జి.కిషన్‌రావును సైతం తొలగించారు. కేసీఆర్‌కు కిషన్‌రావు అత్యంత సన్నిహితుడనే పేరుంది. యాదగురిగుట్ట పునర్నిర్మాణం ఆయన ఆధ్వర్యంలోనే జరిగింది. ప్రభుత్వం మారాక కూడా ఏడాదికి పైగా కిషన్‌రావును కొనసాగించారు. కాంట్రాక్ట్ అధికారులు వద్దు అనే పాలసీలో భాగంగా ఆయనపైనా వేటు పడింది.ఇలా.. అనేక కీలక విభాగాల్లో.. లక్షల వేతనాలతో కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలు జరపడం ఖజానాకు పెను భారంగా మారింది. రెగ్యులర్ ఎంప్లాయిస్ ఉండగా.. ఈ అదనపు ఆఫీసర్లు ఎందుకంటూ పాలనలో ప్రక్షాళన మొదలుపెట్టారు సీఎం రేవంత్‌రెడ్డి. మొదటి వేటులోనే ఏకంగా 6,729 మందిని తీసేయడం మాత్రం బిగ్ బ్రేకింగే.

## జనాభా పెంపుపై దృష్టి పెట్టండి.. ఏపీ సీఎం కీలక వ్యాఖ్యలు..

చెన్నై: భారత్‌లో ఓవైపు డీలిమిటేషన్‌పై చర్చ సాగుతోంది.. సౌత్ ఇండియాకు డీలిమిటేషన్‌తో అన్యాయం జరిగే ప్రమాదం ఉంది.. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాధి రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని అన్ని పార్టీలో గళం విప్పుతున్నాయి..అయితే, ఈ సమయంలో.. ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలుచేశారు.. ఐఐటీ మద్రాస్ లో “అల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్–2025” లో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జనాభా పెంపుదల పై కీలక వ్యాఖ్యలు చేశారు.. దేశానికి సౌత్ ఇండియా మార్గదర్శనం చేసే పరిస్థితి ఉంది.. మనం ప్రస్తుతం ఆలోచించాల్సింది పాపులేషన్ మేనేజ్‌మెంట్‌పైనే.. లేదంటే నార్త్ ఇండియా పాపులేషన్ పెరిగితే అక్కడనుంచి ఇక్కడకు మైగ్రేషన్ పెరుగుతుందన్నారు.. చదువుకునే మీరంతా పిల్లలు లేకుండా లైఫ్ ఎంజాయ్ చేయాలనుకుంటున్నారు.. కానీ, ఆ ఆలోచన విరమించుకుని జనాభా పెంపుదలపై దృష్టి పెడితే మనమే ప్రపంచాన్ని శాసిస్తాం అని ఆసక్తికర కామెంట్లు చేశారు..ఇక, ఐఐటీ చెన్నైలో తెలుగు విద్యార్థుల జోష్ చూసి తెలుగులో మాట్లాడి వాళ్లను ఉత్తేజపరిచారు సీఎం చంద్రబాబు.. ప్రపంచం మొత్తం ఇండియా వైపు చూస్తోంది.. ఇకపై భవిష్యత్తు మొత్తం ఇండియాదే అన్నారు.. మద్రాసు ఐఐటీలో 30–40 శాతం పైగా తెలుగు విద్యార్థులే చదువుతున్నారు.. మద్రాసు ఐఐటీ దేశంలో నెంబర్ వన్ గా ఉంది.. ఇక్కడ నుండి ఎనభై శాతం



స్టార్టప్ విజయవంతం అవుతున్నాయి.. మద్రాస్ ఐఐటీ స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాన్ని అందుకున్నాయని తెలిపారు సీఎం చంద్రబాబు.. ఆర్థిక సంస్కరణలు దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశాయి.. 1991 ఆర్థిక సంస్కరణలు ఎంపిక కాదు తప్పని సరి అన్నారుచంద్రబాబు.. జపాన్, యూరప్, చైనా జనాభా విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. జనాభా తగ్గుదల వల్ల చాలా దేశాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు.. భారతదేశానికి గొప్ప వరం డెమోగ్రఫిక్ డివిడెండ్.. భారతదేశానికి అలాంటి ఇబ్బందులు లేవు మరో 40 సంవత్సరాలు మనదే అన్నారు.. 2047 నెంబర్ గా ఇండియా ఉంటుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు సీఎం నారా చంద్రబాబు నాయుడు..

## ట్రంప్ టారిఫ్ అలజడుల ‘చిదంబర’ రహస్యం?



న్యూఢిల్లీ,ట్రంప్ టారిఫ్ ల యుద్ధం ఇలాగే కొనసాగితే మరో మూడు నుంచి ఆరు నెలల కాలంలో భారత ఆర్థిక వ్యవస్థ తీవ్ర ప్రభావం ఎదుర్కొంటుందని మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి పి. చిదంబరం హెచ్చరించారు. దాదాపు నెల రోజులుగా దీనిపై ట్రంప్ ఇష్టమొచ్చినట్టు ప్రకటనలు చేస్తుంటే భారత ప్రభుత్వం ఎందుకు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు. ఒక నేషనల్ న్యూస్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చిదంబరం.. అమెరికా విధిస్తోన్న టారిఫ్ యుద్ధం పై సీరియస్ గా రియాక్టయ్యారు. అంతర్జాతీయ వాణిజ్యానికి సంబంధించి ప్రపంచ దేశాల మధ్య బహుపాక్షిక, ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు ఉన్నాయని, అలాంటప్పుడు ఈ అంశంపై ఎందుకు చర్చించడంలేదని చిదంబరం ప్రశ్నించారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలయుద్ధ బెదిరింపుకు భారతదేశం ప్రతిస్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంపై పార్లమెంటులో చర్చ లేదా ప్రతిపక్ష పార్టీలతో ఇంతవరకూ ఎందుకు కేంద్రం సంప్రదింపులు జరపలేదని ఆరోపించారు. ట్రంప్ ఎత్తుగడలను తిప్పికొట్టడానికి అవసరమైతే, ఇదే సమస్యని ఎదుర్కొంటోన్న ఇతర దేశాలతో ఉమ్మడి ప్లాట్ ఫాం తయారుచేసుకోవాలని చిదంబరం సూచించారు. అధ్యక్షుడు ట్రంప్ వ్యక్తిగతంగా వివిధ దేశాలను ఎంచుకుని వేర్వేరు సుంకాలను వర్తింపజేయడం ప్రారంభిస్తే, ప్రభావిత దేశాలు ఒంటరిగా పోరాడవలసి వస్తుందని హెచ్చరించారు.ఒకేవేళ అమెరికా ఒక అడుగు ముందుకు, రెండు అడుగులు వెనక్కి వేస్తుందని భారత ప్రభుత్వంభావిస్తే, దానిని ఎదుర్కోవడానికి ఒక స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్లాలని చిదంబరం సూచించారు. ఇండియా స్టాండ్ ఏంటన్నది మొత్తం ప్రపంచానికి బహిరంగపరచాల్సిన అవసరం లేదని, కానీ కనీసం పార్లమెంటులో ఒక ప్రకటన చేయాలి లేదా ప్రతిపక్ష పార్టీలతో సంప్రదింపులైనా జరపాలికదా? అని మాజీ కేంద్రమంత్రి అన్నారు. ఈ అంశంలో మోదీ సర్కారు పూర్తిగా అంధకారంలో ఉందని ఆయన ఎద్దేవా చేశారు. అన్ని ఆటో దిగుమతులపై 25 శాతం సుంకం విధించాలనే ట్రంప్ నిర్ణయం భారతదేశం అమెరికాకు చేసే దాదాపు %వి%7 బిలియన్ల ఎగుమతులపై అనిశ్చితిని కలిగించిందని చెప్పారు. భారతదేశ ఆటో కాంపోనెంట్ రంగం ఆదాయంలో ఐదవ వంతు ఎగుమతుల నుండి వస్తుందని.. ఇందులో 27 శాతం అమెరికా మార్కెట్ ఉందని చిదంబరం అన్నారు. ఇకనైనా భారత ప్రభుత్వం దీనిపై చర్యలకు ఉపక్రమించాలని చిదంబరం అభిప్రాయపడ్డారు.

### రైతులపై దమనకాండ దారుణం

పటియాలా,రైతుల నిరసనల్లో జరిగిన నష్టానికి రైతులకు నష్టపరిహారాన్ని ఇవ్వాలని కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీకి చెందిన రైతు నేత సర్వన్ సింగ్ పాంధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులపట్ల కర్కశంగా వ్యవహరిస్తున్నదని పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. రైతుల డిమాండ్లను పరిష్కరించకపోగా.. నిరసనలు చేస్తున్న రైతుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తున్న సిఎం భగవంత్‌మాన్, ఆప్ ప్రభుత్వంపైనా ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నేడు ఆయన ముక్తసర్ సాహిబ్ జైలు నుండి విడుదలయ్యాడు.


## ఎమ్మెల్సీగా రిటైర్ అవుతున్న వారు.. ప్రజలకు పార్టీకి ఎంతో సేవ చేశారు

హైదరాబాద్, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిపై బీఆర్ఎస్ పార్టీ సభ్యులు ప్రజల పక్షనా శాసన మండలిలో బలమైన వాయిస్ వినిపించారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు.రైతు రుణమాఫీ, రైతు భరోసా, మిర్చి పంటకు మద్దతు ధర, పెళ్లి చేసుకునే ఆడ పిల్లలకు తులం బంగారంపై గట్టిగానే ప్రభుత్వాన్ని ప్రశ్నించామన్నారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి మహిళలను ఉద్దేశించి పరుష పదజాలాలు ఉపయోగించారని పేర్కొనింది. ప్రభుత్వాన్ని ఎన్ని సార్లు నిలదీసిన వారి దగ్గర నుంచి కనీస సమాధానం కూడా రాలేదని చెప్పుకొచ్చింది. అలాగే, ఎమ్మెల్సీలుగా రిటైర్ అవుతున్న వారు.. ప్రజలకు పార్టీకి ఎంతో సేవ చేశారు అని ఎమ్మెల్సీ కవిత వెల్లడించింది.అయితే, ఎమ్మెల్సీగా రిటైర్ అయిన వారికి విరామం మాత్రమే కానీ విశ్రాంతి కాదు అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చెప్పుకొచ్చింది. భవిష్యత్ లో వీరి సేవలను కేసీఆర్ తప్పకుండా వినియోగించుకుంటారు.. వచ్చే నెల బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు జరగబోతున్నాయి.. ఈ సందర్భంగా వరంగల్ ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నాం.. ఇప్పటి వరకు ఏ పార్టీ నిర్వహించని అంత పెద్దగా ఈ సభా ఉండబోతుంది..



కుంభమేళాను తలపించేలా ఈ సభ జరగనుంది.. ఏర్పాట్లు ఇప్పటికే మొదలు అయ్యాయి.. 10 లక్షల వాటర్ బాటిల్స్, 15 లక్షల మజ్జిగ ప్యాకెట్లు తెస్తున్నాం.. ఇది చూస్తేనే చాలు ఎంత పెద్దగా చేస్తున్నామో అర్థం అవుతుంది.. వరంగల్ లో జరిగే బహిరంగ సభకు భారీ ఎత్తున హాజరవ్వాలని ఎమ్మెల్సీ కవిత తెలిపింది.

## బడ్జెట్‌కి డబ్బులు లేవు.. వాగ్దానాలు విపరీతంగా చేశారు..



హైదరాబాద్,తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈసారి చాలా బాగా నిర్వహించారు అని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. గత అసెంబ్లీ సమావేశాలకు నేను లేకపోయినా..నాకు చాలా మంది ప్రజాప్రతినిధులు చెప్పారు.. అసలు మాట్లాడించేవారు కాదని.. ఎవరైనా ఏదైనా విమర్శ చేస్తే మార్షల్స్ కి పని చెప్పే వారని విన్నాను.. ఇక, బడ్జెట్ లో సామాన్యులకు ఏ ప్రభుత్వం న్యాయం చెయ్యడం లేదు.. అప్పులు ఎక్కువగా ఉన్నాయి.. హామీలు ఎక్కువగా ఉన్నాయి.. బడ్జెట్ కి డబ్బులు లేవు.. వాగ్దానాలు విపరీతంగా చేశారు.. వాటిని నెరవేర్చడానికి తిప్పలు పడుతున్నారు అని ప్రభుత్వంపై సెటైర్లు వేశారు ఆయన. అయితే, హామీలను నెరవేర్చడం కోసం ప్రిపేర్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించడం జరిగింది.. రుణమాఫీలో టెక్నికల్ కారణాల వల్ల చాలా మందికి రాలేదు.. జిల్లాల్లో కొన్ని ఏరియాలో చాలా తక్కువ మందికి రుణమాఫీ జరగలేదు.. పెన్షన్, మహిళలకు 2500, ఆడ పిల్లలకు తులం బంగారం, ఇవన్నీ నెరవేర్చాలి.. బడ్జెట్ పెట్టిన దాంట్లో పూర్తి స్థాయిలో ఖర్చు చేసి అన్ని అమలు చేసేవిధంగా చూడాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.అయితే, పెట్టిన ప్రతి రూపాయినీ ఖర్చు పెట్టాలి అని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. కొన్ని పద్దుల చుట్టూ మాత్రమే తిరుగుతున్నారు.. దాదాపుగా రెండు కోట్ల మందికి కనీస వేతనం అందించాల్సి ఉంటుంది.. అంగన్వాడీలు, ఆశా వర్కర్ల, సింగరేణి, ఆర్టీసీ, వ్యవసాయ కూలీలు, పరిశ్రమల్లో పని చేసే కార్మికులు, లేబర్ డిపార్ట్మెంట్ లో పని చేసే వారు.. ఇలా ప్రతి ఒక్క విభాగంలో పని చేసే వారికి కనీస వేతనం ఉండేలా చూడాలన్నారు. ఇక, కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులపై పోరాడాల్సిందే.. అందరం కలిసి పోరాటం చేద్దాం.. అసలు అంశాలు చర్చకు రాకుండా తిట్టుకోవడం ఏంటి? అని ప్రశ్నించారు. అప్పులు చేశావు కాబట్టి నీదే బాధ్యత అంటే కుదరదు.. వాళ్ళ టైమ్ అయిపోయింది..ఇక మీరు ఏం చేస్తున్నారు.. దానిమీద దృష్టి పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని క్వశ్చన్ చేశారు. గతంలో కూడా చంద్రబాబు టూరిజంపై ప్రాధాన్యత ఇచ్చారు.. ఇప్పుడు ప్రభుత్వం టూరిజం పైనా దృష్టి పెట్టాలి.. ప్రాధాన్యత ఇవ్వండి అన్నాను.. కావాలని నా వాఖ్యలను వక్రీకరించారు.. అది మంచిది కాదని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు.

### మయన్మార్‌లో భారీ భూకంపం.. బ్యాంకాక్‌పై ప్రభావం

బర్మా: మయన్మార్‌లో సంభవించిన భారీ భూకంపం ప్రజలను భయభ్రాంతులకు గురి చేసింది. మయన్మార్‌లోని మండలే పట్టణంలో ఈ భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. ఈ భూకంపం తీవ్రత రిక్టార్ స్కేల్‌పై 7.7 నమోదైంది. శుక్రవారం మధ్యాహ్నం 12.20 గంటలకు ఈ భూకంపం సంభవించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

## ప్రజా ధనం దుర్వినియోగంపై కేజ్రీవాల్‌పై ఎఫ్ఐఆర్

న్యూఢిల్లీ,ఆప్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారన్న ఆరోపణల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు కేజ్రీవాలపై ఎఫ్ఐఆర్ బుక్ చేశారు.కేజ్రీవాల్ సహా ఇతరులపై ఎఫ్ఐఆర్ బుక్ చేసినట్లుగా రౌస్ అవెన్యూ కోర్టుకు పోలీసులు నివేదిక సమర్పించారు. తదుపరి విచారణను ఏప్రిల్ 18కు ధర్మాసనం వాయిదా వేసింది. కేజ్రీవాల్, ఇతరులపై అధికారిక ఫిర్యాదు తర్వాత దర్యాప్తు ప్రారంభించినట్లు రాష్ట్ర పోలీసులు కోర్టుకు సమాచారాన్ని తెలియజేశారు.రాజధాని అంతటా పెద్ద హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడానికి ప్రజా నిధులను దుర్వినియోగం చేశారనే ఆరోపణల నేపథ్యంలో కేజ్రీవాల్ సహా ఇతరులపై కేసులు నమోదు చేయాలని మార్చి 11న కోర్టు పోలీసులకు ఆదేశాలిచ్చింది. 156(3) Cr.PC సెక్షన్ కింద దరఖాస్తు అనుమతికి అర్హమైనదని కోర్టు పరిగణనలోనికి తీసుకుంది. దీంతో ఢిల్లీ ప్రివెన్షన్ ఆఫ్ డెఫేస్‌మెంట్ ఆఫ్ ప్రాపర్టీ యాక్ట్, 2007లోని సెక్షన్ 3 కింద కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ నేహా మిట్టల్ తన తీర్పులో పేర్కొన్నారు.2019లో



అప్పటి మటియాలా ఎమ్మెల్యే గులాబ్ సింగ్ (ఆప్), మరియు ద్వారక ఏ వార్డు మాజీ కౌన్సిల్ నితికా శర్మ రాజధానిలో భారీ హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని ఫిర్యాదులు వెళువెత్తాయి. ఈ నేపథ్యంలోనే న్యాయస్థానం తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది.

## హత్య చేసి సూట్ కేసులో మడతపెట్టి...



బెంగళూరు : బెంగుళూరు నగరలోని హులిమావులో ఓ సాఫ్ట్ వేర్ భర్త తన భార్యను అతి దారుణంగా హత్య చేశాడు.. ఆ తర్వాత ఆమె మృతదేహన్ని ఒక సూట్ కేసులో కుక్కి ప్యాక్ చేసి బాత్ రూంలో పడేసి పరారయ్యాడు.. ఈ ఘటన కర్నాటకలోని బెంగళూరులో చోటు చేసుకుంది..వివరాలలోకి వెళితే.. మహారాష్ట్రకు చెందిన గౌరీ, రాకేశ్‌లు రెండేళ్ల క్రితం వీరిద్దరూ పెళ్లి చేసుకున్నారు. నిందితుడు రాకేశ్ బెంగుళూరులోని ఓ ఐటీ కంపెనీలో ప్రాజెక్టు మేనేజరుగా పనిచేస్తుండగా, గౌరీ మాత్రం ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తుంది. వారి మధ్య ఏమైందో తెలీయదు కాని బార్య గౌరిని కిచెన్ నైఫ్ లో గొంతు కోసి హత్య చేశాడు.. ఆ తర్వాత హత్య చేసిన తర్వాత నిందితుడు మృతురాలి తల్లిదండ్రులకు చేసిన ఘాతుకాన్ని చెప్పి అక్కడ నుంచి పరారయ్యాడు%ొ% మహారాష్ట్ర పోలీసుల నుంచి సమాచారం అందుకున్న ఉన్నతాధికారులు వెంటనే స్థానిక పోలీసుకు తెలియజేశారు.అక్కడ ఇంటిలో తనిఖీ చేయగా సూట్‌కేసులో ఓ మహిళ మృతదేహం లభించింది. మృతురాలిని గౌరీ అనిల్ సంబేకర్ (32)గా గుర్తించారు. ఆమె భర్త రాకేశ్ సంబేకర్ ఈ దారుణానికి పాల్పడినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. దీనిపై పోలీసులు మాట్లాడుతూ, సాయంత్రం ఐదు గంటల సమయంలో తమకు ఫోన్ వచ్చిందని, వెంటనే హులిమావు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారని పోలీసులు తెలిపారు. వారు అక్కడకు వెళ్లేసరికి ఇంటికి తాళం వేసి ఉందని, తలుపులు బద్ధలు కొట్టి లోపలికి వెళ్లి చూడగా బాత్రూంలో ఒక సూట్‌కేసు కనిపించిందని వెల్లడించారు. ఫోరెన్సిక్ బృందం సూట్‌కేసును తెరిచి చూడగా గౌరీ మృతదేహం లభ్యమైందని వివరించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత ఆమె మరణానికి గల కారణాలు తెలుస్తాయని వెల్లడించారు.మరోవైపు, గౌరీ భర్త రాకేశ్‌ను పుణేలో పోలీసులు అప్పటికే అరెస్టు చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం నిందితుడుని బెంగుళూరుకు తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు హులిమావు పోలీసులు తెలిపారు. ఈ హత్యకు గల కారణాలపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## సంపాదకీయం

శనివారం 29-03-2025

# వ్యవసాయ సంక్షోభ సవాళ్లు !

వ్యవసాయాభివృద్ధికి ఎంతచేసినా తక్కువే. ధాన్యం పండిస్తున్న రైతన్నలను కాపాడుకుంటేనే మనకు నోట్లోకి ముద్దపోతుంది. కార్పోరేట్ కంపెనీలను మించి వారికి రాయితీలు ఇవ్వడం కూడా మంచిదే. వ్యవసాయికంగా దేశాన్ని బలోపేతం చేస్తే..అనుబంధరంగాలను ప్రోత్సహిస్తే దేశంలో ఆకలిచావులు ఉండవు. ధాన్యానికి కొదవ ఉండదు. పండిన పంటలను తక్కువ ధరలకు ప్రజలకు అందించేలా కూడా కార్యాచరణ ఉండాలి. ఈ విషయంలో కేంద్ర రాష్ట్రాలు కలిసి వ్యవసాయాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి బృహత్ ప్రణాళిక రచించాలి. వ్యవసాయానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. సబ్సిడీలు అందిస్తున్నారు. ధాన్యం సజావుగానే కొంటున్నామని అంటున్నారు. పాలకులు, ప్రతిపక్ష నేతలు రైతుజపం చేస్తున్నా వారి జీవితాలు మాత్రం బాగుపడడం లేదు. నిరతంర ఉచిత విద్యుత్ ఇస్తున్న తెలంగాణ తరహాలో దేశవ్యాప్తంగా ఇస్తామని అప్పట్లో కెసిఆర్ ప్రకటించారు. అయితే ఇదొక్కటే సరిపోదు. నదుల అనుసంధానం ద్వారా ముందుగా నిరంతరంగా నీటి సరఫరా జరగాలి. ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి. పండించిన పంటలను సక్రమంగా కొనుగోలు చేయాలి. పంటలు కొనుగోల చేయకుండా ఉచిత విద్యుత్,నీటితీరువా రద్దు, రైతుభరోసా వంటి కార్యక్రమాలు అమలు చేసినా లాభం లేదు. ఇకపోతే ఉచిత విద్యుత్ ఇస్తున్న కారణంగా...సరఫరాకు తగ్గట్లుగా ఉత్పత్తి కూడా ముఖ్యమే. దేశంలో సరిపడా విద్యుత్ ఉందా లేదా అన్న ఆలోచన చేయాలి. ఉత్పత్తి అవకాశాలు పెంచుకోవాలి. సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడే విద్యుత్ సమృద్ధిగా లభ్యత కాగలదు. అనేక గ్రామాలకు, ఇప్పటికీ విద్యుత్ సరఫరా లేదు. అలాంటప్పుడు పంపిణీతో పాటు, లభ్యత కూడా సవాల్ కానుంది. ముందుగా దేశంలో నిరంతర విద్యుత్ ఉత్పత్తి కోసం కృషి జరగాలి. ఉన్న విద్యుత్‌ను ఇప్పుడు సరఫరా చేయడానికే సరిపోదు. విద్యతు ఉత్పాదకత పెంచకుండా ఉచిత విద్యుత్ సాధ్యం కాదని కూడా పాలకులు తెలుసుకోవాలి. అయితే రైతుల ఆత్మహత్యలపై నివేదికలను పట్టించుకోవడం లేదు. అధికశాతం ప్రజల జీవనాధారమైన వ్యవసాయరంగం పట్ల, రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ బిల్లుకు నడుం బిగించిన కేంద్రం రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తోందన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ అంతా ఇక కేంద్రం చేతిలోకి వెళితే రాష్ట్రాలపై విద్యుత్ భారం తడిసి మోపెడు కానుంది. వ్యవసాయ రంగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, అగ్రి బేస్డ్, ప్రాసెసింగ్ పై దృష్టి పెట్టామని, వంటనూనె గింజల ఉత్పత్తిపైనా ప్రధాని మోదీ గతంలో చేసిన ప్రకటన ఎలాంటి పురోగతి సాధించలేదు. ఎందుకంటే ఏడున్నరేళ్లుగా ఈ రంగంలో మార్పులు ఉంటే అన్నధాన్యాల ధరలు దిగి రావాలి. కానీ అలాంటి దేమీ లేదు. నిజానికి రైతులు ఉద్యమించడం వల్ల..మోదీ సాగుచట్టాలను ఉపసంహరించు కున్నారు. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సాగక రైతులు ఆందోళనకు గురవుతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఇంతకన్నా నిర్లక్ష్యం మరోటి ఉండదు. ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న రైతులు కాడి దించితే మనకు కడుపులో ముద్దకూడా దిగదని గుర్తించాలి. ఈ కార్పోరేట్ల ఉత్పత్తులు మన ఆకలి తీర్చవని తెలుసుకోవాలి. రైతులకు సంబంధించి తీసుకుంటున్న చర్యలు ఫలితం ఇవ్వడం లేదు. ఇలాంటి సందర్భంలో రైతులకు మేలు చేయాలనుకుంటే సాగుచట్టాలపై విస్తృతంగా దేశవ్యాప్తంగా కాకున్నా కనీసం పార్లమెంటులో చర్చ సాగేది. నిజానికి దేశంలో నూనెగింజల ఉత్పత్తి పెరిగితే నూనెధరల పెరుగుదల జరిగేది కాదు. అందుకే వ్యవసాయ రంగం పురోగమించడానికి తీసుకుంటున్న చర్యలు మాత్రం గొప్పగా లేవనే చెప్పాలి. ప్రధానంగా దిగుబడులు తీవ్రంగా దెబ్బతీస్తున్నా వాటిని నిరోధించి, దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడంలో కేంద్రం విఫలం అవుతోంది. వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను తగ్గించి, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, గిట్టుబాటు ధరలు కల్పించడం వంటివన్నీ మాటలకే పరిమితం అయ్యాయి. దేశంలో వ్యవసాయరంగం అత్యంత సంక్షోభంలో కూరుకుని పోయి ఉన్న సమయంలో ఈ భారీ దిగుమతులు జరగడం గమనార్హం. చెప్పాలంటే, ఇంత భారీ మొత్తం దిగుమతుల కోసం ఖర్చు చేయకుండా, భారతీయ రైతారగంపై ఖర్చు చేసి ఉంటే పరిస్థితి ఎంతోకొంత మెరుగుపడి ఉండేది. అన్ని ప్రభుత్వాలూ రైతన్నను ఆదుకోవడం గురించీ, వ్యవసాయాభివృద్ధి గురించీ గొప్ప ఉపన్యాసాలు, హామీలు ఇవ్వడంతోనే సరిపెడు తున్నాయనే విషయం వాస్తవ పరిస్థితులను గమనించినప్పుడు అర్థం అవుతుంది. కేవలం ఒక్క సంవత్స రంలోనే దేశీయ వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్‌కన్నా మూడు రెట్లు ఎక్కువగా ఆహార ధాన్యాలను మనం దిగుమతి చేసుకున్నామంటే, మన నేతలు ఆ రంగం పట్ల ఎంత శ్రద్ధ పెడుతున్నారో అర్థమవుతుంది. హరిత విప్లవం నుంచి లబ్ధిపొంది, ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించిన దేశం ఇప్పుడు ఆ ఫలాలను నిర్లక్ష్యంగా జారవిడుచుకుంటూ, ఆహార ధాన్యాల దిగుమతిదారు అవుతోంది. పసుపు విప్లవాన్ని అది కావాలని ధ్వంసం చేసిన కారణంగా ఏర్పడిన ఫలితాల నుంచి మనం ఎలాంటి పాఠాలనూ నేర్చుకోలేదు. వంట నూనెల విషయంలో ఈ విప్లవం కారణంగా స్వయం సమృద్ధి సాధించిన మనం దశలవారీగా దిగుమతి సుంకాన్ని దాదాపుగా సున్నాకు దించిన నేపథ్యంలో మార్కెట్లోకి దిగుమతి ఉత్పత్తులు వెల్లువలా వచ్చిపడ్డాయి. వంట నూనెలు 60 శాతం దిగుమతి చేసుకుంటున్నాం. పెరుగుతున్న ఆహార ధరలను నియంత్రించేందుకు దిగుమతులు అవసరమన్న వాదనను అడ్డం పెట్టుకొని, విధానకర్తలు చౌకైన, సబ్సిడీ ఇచ్చిన వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను అనుమతిస్తున్నారు. దేశంలో మంచి పంటలు పండి నప్పటికీ, దిగుమతులు వెల్లువలా వచ్చి పడుతున్నాయి. దిగుమతులు ఎంత ఎక్కువగా వచ్చి పడితే, అది అంతగా సన్నకారు రైతుల జీవనోపాధిపై వేటు పడుతుంది. తమ ఉత్పత్తిని అమ్ముకోలేక, సన్నకారు రైతులు వ్యవసాయాన్ని వదిలి, చిన్నచిన్న ఉద్యోగాల కోసం పట్టణ ప్రాంతాలకు వలుసపెడుతున్నారు. దేశంలో ఉపాధి సృష్టి జరుగని పరిస్థితిలో, సన్నకారు రైతులను పట్టణాలకు వెళ్ళే పరిస్థితులు సృష్టించడమన్నది ఆర్థికంగా అర్థరహితమైన విషయం.

# ఎవరికీ పట్టని విద్య ...



హైదరాబాద్,విద్యారంగానికి బడ్జెట్‌లో కేటాయించిన నిధులను చూసిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి ప్రతిసారీ జరిగిన విధంగానే ఈ సారి కూడా ఆశాభంగమే కలిగింది. ప్రభుత్వాలు మారాయి, పాలకులు మారారని మనం అనుకుంటున్నాము. కానీ విద్యారంగం పట్ల పాలకుల ‘వివక్ష’ మాత్రం మారడంలేదు.“కొద్ది పాటి వనరులు మాత్రమే లభ్యమయ్యే చోట ప్రాధాన్యతలను బట్టి నిధుల కేటాయింపు ఉంటుంది. అందరిని సంతృప్తి పరచడం ఎవరివల్లా కాదు. ఎందుకంటే రాజకీయ అవసరాలు, ఒత్తిళ్ళు ఉండనే ఉంటాయి. అన్నింటినీ సమపాళ్ళలో మేళవించాల్సిందే కదా! ఎవరు వచ్చినా ఇంతకంటే ఏం చేయగలరు?” అనేది పాలకులకు ఎప్పుడూ ఉండే డిఫెన్స్.మరి విద్యారంగ మేధావులు, ఉపాధ్యాయ నాయకులు, పౌర సమాజపు మేధావులు ఏం చేస్తున్నారు? ఒకటి, రెండు ఖండన మండనలను మినహాయిస్తే, ఒక ఆచరాణాత్మక ప్రణాళిక ఉన్నట్లు తోచదు.రాష్ట్రం విడివడిన నాటి నుండి బడ్జెట్లలో ‘విద్య’కు కేటాయిస్తున్న నిధులు ఏయేటికాఏడు తగ్గి పోతూనే ఉన్నాయి. 2025-26లో మొత్తం బడ్జెట్‌లో 7.36 శాతం నిధులు మాత్రమే విద్యారంగానికి దక్కినవి. ఈ సందర్భంగా రెండు విషయాలను మనం ప్రస్తావించాలి. మొదిటిది ప్రతి ఏటా ఆంధ్రప్రదేశ్ కేటాయిస్తున్న నిధుల కంటే బాగా తక్కువగా ఉంటున్నాయి. రెండొవది ఉమ్మడి రాష్ట్రంలో కూడా విద్యకు నేడు తెలంగాణ ప్రభుత్వంలా ఇంత తక్కువ శాతం కేటాయించలేదు.తెలంగాణ విడిపోవడానికి అనేక కారణాలలో ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల మధ్య విద్యా ప్రమాణాలలో వ్యత్యాసం కూడా ఒకటిగా ఉంది. తెలంగాణకు ఈ విషయంలో అన్యాయం జరుగుతోందని, వివక్షకు గురవుతోందని ప్రధానంగా వాదించబడింది. మన ప్రాంతం మనమే పాలించుకుంటే, మనకు చాలినన్ని నిధులు మనమే కేటాయించుకోవచ్చునీ ప్రజలకు చెప్పారు. కానీ, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లోని కేటాయింపుల కంటే, విభజిత ఆంధ్రప్రదేశ్‌లో నేడు కేటాయిస్తున్నవాటి కంటే తెలంగాణ బడ్జెట్‌లో విద్యకు తక్కువ నిధులు కేటాయించడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? పౌర సమాజపు అచేతన స్థితిని ఎలా చూడాలి?రెండు రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ డాక్యుమెంట్లను గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడెక్టు(జియస్‌డిపి)లో విద్యకు ఖర్చు చేసిన శాతాలను, పర్ కాపిటా ఖర్చులో విద్యకు పెట్టిన ఖర్చు శాతాన్ని, మొత్తం కేటాయించిన బడ్జెట్‌లో ఖర్చు శాతాన్ని లెక్కించిన సాయిచందన్, ఉదహరించిన లెక్కల ప్రకారం..

- రెండు రాష్ట్రాలు ఆర్థికరంగం పెరుగుదలకు తగ్గట్టుగా విద్యకు ఖర్చు చేయలేదు. నిజానికి ఖర్చు బాగా తగ్గి పోయింది.
- తగ్గిన దాంట్లో కూడా తెలంగాణ ఇంకా ఎక్కువ తగ్గించింది.
- మొత్తం నిధిలో విద్యవాటా శాతం చూసినా తెలంగాణ గణనీయంగా వెనకబడిపోతుంది. ఈ క్రింది టేబుళ్ళను చూస్తే మనకు ఈ విషయం బాగానే అర్థమవుతుంది.
- గత ఏడాదిన్నరలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2023-24లో 6.68 శాతానికి, 2024-25లో 7.31 శాతానికి విద్యకు కేటాయించారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ వాటికంటే మెరుగ్గానే కేటాయించింది.పాలించిన పదేళ్ళలో విద్యారంగాన్ని ఒక్కసారి కూడా సమీక్ష చేయని ముఖ్యమంత్రి ఫాంహౌజ్ పాలన గురించి కాంగ్రెస్ ఆనాడు మాట్లాడింది. పద్నాలుగు నెలలు గడిచినా విద్యాశాఖకు ఒక మంత్రి కూడా లేని దుస్థితిలో ఉన్నామని నేటి బీఆర్ఎస్ విమర్శిస్తుంది. పాలకులెవరైనా ‘వివక్ష’మాత్రం కామన్‌గానే కొనసాగుతుంది.

తెలంగాణ రాష్ట్రంలో 26,067 ప్రభుత్వ పాఠశాలలు ఉంటే, అందులో 19.4 లక్షల మంది విద్యార్థులు మాత్రమే చదువుతున్నారు. మరో 5.5 లక్షల మంది రకరకాల గురుకులాల్లో విద్యను అభ్యసిస్తున్నారు. ప్రైవేట్ రంగంలో సుమారు 11 వేల పాఠశాలల్లో 36 లక్షల మందికిపైగా ఉన్నారని అంచనా. ఉన్నత విద్య ఏనాడో పూర్తిగా ప్రైవేట్ ఆధిపత్యంలోనే ఉంది. ఈ ధోరణికి స్కూలు విద్య ఏమీ మినహాయింపు కాదు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక వందల సంఖ్యలో గురుకులాలు ఏర్పాటు చేశామని, అదే పెద్ద విజయమని బీఆర్ఎస్ చెప్పుకుంటోంది. కులాల వారీగా విద్యార్థులను విడగొట్టి కేవలం అయిదున్నర లక్షల మందికి అవకాశం కల్పిస్తే అది విద్యా ప్రగతికి ఎలా తోడ్పడుతుందనేది ప్రశ్న. ప్రభుత్వ పాఠశాలలను అనాథలుగా చేసి, మౌలిక సదుపాయాలు మెరుగు పర్చకుండా, టీచర్లు లేకుండా, పర్యవేక్షణా బృందం లేకుండా ఎలా విద్యారంగాన్ని పట్టించుకున్నట్టు? తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకాలంలో అమెరికన్ తరహా నైబర్ హుడ్ పాఠశాలల గురించి, 6 నుంచి 14 ఏళ్ళ మధ్య ఇవ్వాల్సిన నిర్బంధ ప్రాథమిక విద్య గురించి, 2002లో చేసిన 86వ రాజ్యాంగ సవరణ గురించి, ఖేర్ కమిటీ నుంచి మొదలుకొని కొఠారి కమీషన్‌తో సహా కేచ్ కమిటీ రిపోర్టు దాకా అనేక విషయాల గురించి మాట్లాడారు. కానీ, తీరా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేజీ టు పీజీ ఉచిత విద్య కాస్తా గురుకులాల మిథ్యగా పరిణామం చెందింది. తెలంగాణ ఏర్పడక ముందు కార్పొరేట్ సంస్థలు, హైద్రాబాద్‌కు పరిమితమయి ఉన్నాయి. ప్రస్తుతమవి అన్ని జిల్లా కేంద్రాలకు వ్యాపించాయి.ఇతర రాష్ట్రాలతో పోలిస్తే పెర్‌ఫార్మెన్స్ ఇండెక్స్‌లో తెలంగాణ 31వ స్థానంలో, ఆంధ్రప్రదేశ్ 17వ స్థానంలో ఉన్నాయి.పోనీ కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిస్థితి ఏమైనా మారిందా అని చూస్తే, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. ఎన్నికలవేళ చాలా స్వచ్ఛంద సంస్థలు కాంగ్రెస్ మానిఫెస్టోలో పెట్టిన 20 శాతం విద్య అనే అంశాన్ని బాగానే ప్రమోట్ చేసి, క్యాంపెయిన్ నిర్వహించాయి. అంతెందుకు ప్రస్తుతం విద్యాకమిషన్ కమిషనర్‌గా ఉన్న ఆకునూరి మురళి ఆధ్వర్యంలో బడి నిద్ర కార్యక్రమం ద్వారా తెలంగాణ బడుల అధ్వాన్నస్థితిని ప్రపంచానికి తెలిపారు. కనీసం 15 శాతం నిధులన్నా బడ్జెట్‌కు కేటాయించాలని కోరారు. రాష్ట్రాల సరాసరి 14.7 శాతం ఉండగా, మనరాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ ఎంత వెనుక ఉందో మనం తేలిగ్గానే అర్థం చేసుకోవచ్చు.అయితే ఈ ప్రభుత్వం ఆ గురుకులాలను అలా వదిలేసి, మరో కొత్తరాగం అందుకుంది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు అందునా కేవలం 58 కొత్త పాఠశాలలకు 11,600 కోట్లు ఖర్చు చేయడానికి నిధులు కేటాయించింది. 2024-25లో కాంగ్రెస్ మొదటి బడ్జెట్‌లో 8.6శాతం నిధులు మాత్రమే విద్యకు కేటాయించింది. ప్రతిసారీ పాలకులు ఇలా ఒక కొత్త ఆలోచన వైపు ఎందుకు పరుగులు తీస్తున్నారు? దీని వెనుక ఎవరిప్రయోజనాలు దాగివున్నాయనేది మన మస్తిష్కాలను తొలుస్తున్న చిక్కు ప్రశ్న, కార్పొరేటీకరణ రెండు తెలుగు రాష్ట్రాలలో సాగినంత వేగంగా, బహుశా భారత దేశంలో ఏ రాష్ట్రంలోనూ సాగడం లేదనిపిస్తోంది.నేషనల్ క్రైమ్‌బ్యూరో ఆఫ్ రికార్డ్స్ ఓ నివేదికను విడుదల చేసింది. ఆ నివేదికలోని లెక్కల ప్రకారం 2014 నుంచి 2021వ సంవత్సరం నాటికి 3,600 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. Accidental Deaths & Suicides in India రిపోర్టు ప్రకారం. ఈ రిపోర్టును తయారు చేసిన సంస్థకు చెందిన కోట నీలిమ వివరాల ప్రకారం ఫీజుల విషయాలు, ఉద్యోగం రాదేమోనన్న భయం ఇందుకు ప్రధాన కారణమని తెలుస్తోంది. 2007లో నీరదారెడ్డి అధ్యక్షతన ఓ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ బృందం ఉమ్మడి ఏపీలో విద్యార్థుల ఆత్మహత్యల మీద అధ్యయనం చేసింది.

# పాత పథకాలకు పాతరేనా?

హైదరాబాద్,దశాబ్దాలుగా గూడు కట్టుకుపోయిన మూసభావన, వివక్షను తరిమివేస్తూ విలక్షణ ఆలోచనలతో మానవీయ కోణంలో ప్రవేశపెట్టిన కెసిఆర్ సంక్షేమ పథకాలు రద్దు దిశగా రేవంత్ సర్కారు ఆలోచన చేస్తున్నది. కెసిఆర్ పథకాలను రద్దు చేస్తం అని నేరుగా చెప్పే దమ్ము ధైర్యం లేక ఆ పథకాల ఊసెత్తే సాహసం చేయడం లేదు. అంతేకాదు కాంగ్రెస్ రెండోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ లోనూ కెసిఆర్ పథకాలకూ దమ్మిడి సొమ్ము కేటాయించకపోవడం వివక్ష, పక్షపాత ధోరణిని స్పష్టం చేస్తున్నది. 2025-26 వార్షిక బడ్జెట్‌లో రైతుబంధు పేరు మార్చి రైతుభరోసాకు అరకొరగా కేటాయించారే తప్ప కెసిఆర్ అమ్ములపొదిలోని అస్త్రాలైన పథకాలను పేరెత్తే ధైర్యం చేయడం లేదు. అధికారంలోకి వచ్చిన తొలినాటి నుండే కెసిఆర్ ఆనవాళ్లు చెరిపేస్తామని చెబుతున్న సిఎం రేవంత్ రెడ్డి ఆచరణలో అమలు చేస్తూ ప్రతీకారం, కక్షపూరిత వైఖరిని ప్రదర్శిస్తున్నట్టు తేటతెల్లమవుతున్నది. కెసిఆర్ ఏ పథకం ప్రవేశపెట్టినా దాని వెనుక ఓ నేపథ్యం, ఓ కారకం ఉంటుంది అంటే ప్రజల కష్టాల్లోంచి పుట్టిన పథకాలను పదేండ్ల పాటు తెలంగాణ ప్రజలకు అందించారు. నిత్యం మనుషుల్ని చదివి పుస్తకాలతో మాట్లాడిన ప్రతీ సందర్భంలో ఒక్కో పథకానికి పునాది వేశారు. కెసిఆర్ సర్కారు అమలు చేస్తున్న ప్రతి పథకానికీ ఓ బలమైన నేపథ్యం ఉంది.కెసిఆర్ జీవితానుభవాలతో అది ముడిపడి ఉంది. ఆయన అంతర్మథనంలోంచి పుట్టుకొచ్చి ఉంటుంది. ఏదో తండాలో పల్లెనిద్రకు వెళ్లినప్పుడు అనుకోని సంఘటనలో ఓ గిరిజనుడి ఇల్లు అగ్నిప్రమాదానికి బూడిదై కష్టార్జిత సొమ్మూ కాలిపోతే ఆ ఇల్లాలి ఏడుపులు కెసిఆర్‌ను ఉద్వేగానికి గురిచేశాయి. అప్పుడే, మనసులో ‘కల్యాణ లక్ష్మి’ కి బీజంపడింది. కాని తాము అధికారంలోకి వస్తే కెసిఆర్ కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామన్న రేవంత్ సర్కారు ఈసారి బడ్జెట్‌లో సున్నా కేటాయింపులు చేయడం విడ్డూరం. కెసిఆర్ దుబ్బాకలో చదువుకునే రోజుల్లో బీడీ కార్మికుల బతుకులు, వెతలను చూసి అధికారంలోకి వచ్చినంక పెన్షన్ స్కీమ్‌కు పునాది వేశారు. ఒంటరి మహిళలు, వృద్ధులు, నేత, గీత, బీడి కార్మికులతో పాటు దివ్యాంగులు పెన్షన్లు అన్నీ కలుపుకుని ఇవాళ పాత వాళ్లే 46 లక్షల మంది ఉన్నారు. వారందరికీ అధికారంలోకి వస్తే పెన్షన్లు పెంచుతామని బాసచేసి అందలమెక్కిన కాంగ్రెస్ మొండి చేయి చూపుతూ తన సహజ స్వరూపాన్ని ప్రదర్శిస్తున్నది. కెసిఆర్ నాయకుడిగా కంటే రైతుగానే సీనియర్. రైతు కుటుంబంలో పుట్టి పొలాల మధ్య పెరిగి సేద్యం చేశారు. తీవ్రమైన కూలీల కొరత, కమ్ముకొస్తున్న కరవు, కరెంట్ కోతలు, పెట్టుబడి సాయం లేక అన్నదాతల వెతలనుండి పుట్టిన పథకాలే 24 గంటలు ఉచిత విద్యుత్, రైతుబంధు సహా ఇతర పథకాలు.నిరుపేద మహిళలు గర్భం దాల్చిన తర్వాత కూడా కూలీ పనులు చేస్తుంటారు. అది తల్లి ఆరోగ్యానికి కానీ, శిశువు ఆరోగ్యానికి కానీ మంచిది కాదు. వారు కూలీకి వెళ్లే డబ్బులను భర్తీచేసేందుకు మానవీయ కోణంలో తీసుకొచ్చిందే కెసిఆర్ కిట్. అలాంటి పథకాల ఊసే లేదు. ప్రధానంగా తెలంగాణ ప్రజల కష్టాల్లోంచి పుట్టిన పథకాలకు ఈసారి పద్దులో దళితబంధు ప్రస్తావనే లేదు. కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టుల గురించి మాటే లేదు. ఒక్కో దళిత



కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున సాయం అందించి, వారు తమకు నచ్చిన, నైపుణ్యం ఉన్న రంగంలో వ్యాపారులుగా ఎదిగేందుకు కెసిఆర్ సర్కారు తీసుకొచ్చిన దళితబంధు చేయూత అందించింది. కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నికల హామీల్లో భాగంగా దళిత బంధును రూ. 12 లక్షలకు పెంచి అమలు చేస్తామని ప్రకటించింది. గత బడ్జెట్‌లో గాని, ఈ బడ్జెట్‌లో గాని దళిత బంధుకు నిధులు కేటాయించలేదు. తప్పుల తడకతో బోగస్ సర్వేలు చేసి బిసిల కోసం కులగణన పూర్తి చేశామని చేతులు దులుపుకున్న ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో వారి అభ్యున్నతిపై చర్చించలేదు. ఉప్పల్ భగాయత్, కోకాపేటల్లో కోట్లలో విలువ చేసే భూములను గతంలో కెసిఆర్ కేటాయించి భవనాలకు నిధులు మంజూరీ చేస్తే రెండు బడ్జెట్లలో వాటి ఊసేలేదు. కులవృత్తులపై ఆధారపడి జీవించేవారికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం కెసిఆర్ అందించి 4.16 లక్షల మంది ఈ పథకానికి అర్హులని తేల్చారు. అయితే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన రెండు బడ్జెట్‌లలో ఈ పథకాన్ని పక్కనపెట్టి నిధులు కేటాయించలేదు. బిసిల కోసం ఫూలే పేరుతో ఎస్‌సి, ఎస్‌టిల కోసం అంబేద్కర్ పేరుతో ఓవర్సీస్ స్కాలర్ షిప్‌లను బిఆర్ఎస్ సర్కారు అందించింది.దీనికి విదేశీ విద్యానిధి పథకం పేరిట కెసిఆర్ ప్రభుత్వం దీన్ని అమలు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క విద్యార్థికి పైసా ఇవ్వలేదు. మాంసం ఉత్పత్తిలో తెలంగాణ అగ్రగామిగా ఉండాలని గొర్రెల పంపిణీ పథకం అమల్లోకి తెచ్చిన కెసిఆర్ రెండు విడతల్లో కలిపి 4.2 లక్షల యూనిట్లు పంపిణీ చేశారు. బడ్జెట్‌లో గొర్రెల పథకానికి చోటే కల్పించలేదు. బిఆర్ఎస్ ప్రభుత్వం 2018-19 వానా కాలం పంట సమయంలో రైతుబంధు పథకానికి శ్రీకారం చుట్టింది. తొలుత ఎకరానికి పంటకు రూ. 4000 చొప్పున రెండు పంటలకు కలిపి రూ. 8 వేల చొప్పున చెల్లించింది. 2018-19 వానా కాలంలో 50.25 లక్షల మంది రైతులకు 5236.29 కోట్లను అందజేసింది. ఆ తర్వాత పంటకు రూ. 5 వేలకు ప్రభుత్వం పెంచింది. అలా మొత్తంగా నిరుడు వానా కాలం వరకు రూ. 72,817.04 కోట్లను రైతులకు ఆర్థిక సాయాన్ని అందజేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు భరోసా పేరిట రూ. 15 వేలు ఇస్తామని ఆ పార్టీ నేతలు ప్రచారం చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 15 వేల సంగతి దేవుడెరుగు కెసిఆర్ సర్కారు ఇచ్చిన రూ. 10 వేలకు కూడా రైతులు నోచుకోవడం లేదు.

# సూర్యపేట డీఎస్పీ రవిపై వేటు

సూర్యాపేట,సూర్యపేట డీఎస్పీ రవిపై వేటు పడింది. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం మిర్యాలలో ఇటీవల జరిగిన గ్రామ మాజీ సర్పంచి మెంచు చక్రయ్య గౌడ్ మర్డర్ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై పోలీస్ ఉన్నతాధికారులు డీఎస్పీపై చర్యలు తీసుకున్నారు. ఆయనను డీజీపీ ఆఫీసుకు అటాచ్ చేస్తూ ఐజీ సత్యానారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో నిర్లక్ష్యం వహించిన తుంగతుర్తి సీఐ శ్రీనునాయక్ ను బదిలీ చేయగా ఎస్ఐకి మెమో జారీ చేశారు. సూర్యాపేట ఇన్ చార్జ్ డీఎస్పీగా కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. మార్చి 17 న సూర్యాపేట జిల్లాలో మాజీ సర్పంచ్ మెన్చు చక్రయ్యను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. నూతనకల్ మండలం మిర్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మెన్చు చక్రయ్య మార్చి 21న ఉదయం పొలం వద్దకు వెళ్లాడు. అక్కడ పని ముగించుకొని తిరిగి వస్తూ గ్రామ శివారులోని ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకోగానే గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డలితో దాడి చేశారు. తీవ్రంగా గాయపడ్డ చక్రయ్య కేకలు వేయడంతో చుట్టుపక్కల రైతులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనాస్థలానికి చేరుకొని చక్రయ్యను సూర్యాపేట హాస్పిటల్‌కు తరలించగా ట్రీ-ట్‌మెంట్ తీసుకుంటూ చనిపోయాడు.మాజీ సర్పంచ్ చక్రయ్యగౌడ్ హత్య కేసును త్వరలో ఛేదిస్తామని, దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని మల్టీజోన్ -2 ఐజీ సత్యనారాయణ హెచ్చరించారు. నూతనకల్ మండలం మిర్యాల గ్రామంలో హత్యకు గురైన మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య కుటుంబ సభ్యులను ఎస్పీ నరసింహాతో కలిసి ఐజీ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సర్పంచ్ హత్యలో సొంత బంధువుల హస్తం ఉన్నట్లు- గుర్తించామని, సొంత అల్లుళ్లే ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. ఇంకా విచారణ కొనసాగుతుందని, ఏ ఒక్కరిని వదిలిపెట్టమని స్పష్టం చేశారు. ఇప్పటికే 9 మంది అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నామని వెల్లడించారు.

## దర్శకుడు రమేష్ సోదరి మృతి

అమరావతి,టాలీవుడ్ దర్శకుడు మెహర్ రమేష్ ఇంట్లో విషాదం చోటు చేసుకుంది. అతడి సోదరి మాదాసు సత్యవతి గురువారం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచింది. దీంతో టాలీవుడ్ ప్రముఖులు ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా సత్యవతి మృతిపట్ల తన సంతాపాన్ని తెలియజేశారు. సత్యవతి మరణ వార్త తనను ఎంతగానో కలచివేసిందని, ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. దర్శకుడు మెహర్ రమేశ్ సోదరి మాదాసు సత్యవతి హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారని తెలిసి ఎంతో బాధపడ్డాను. సత్యవతి ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి కోరుకుంటున్నాను. వారి కుటుంబం విజయవాడలోని మాచవరం ప్రాంతంలో నివసించేది. చదువుకునే రోజుల్లో వేసవి సెలవులు వచ్చినప్పుడు వారి ఇంటికి వెళ్లేవాళ్లం. రమేష్, సత్యవతి కుటుంబంలోని ఇతర సభ్యులతో కలిసి ఎంతో ఆనందంగా సమయం గడిపిన జ్ఞాపకాలు ఉన్నాయి. సత్యవతి కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను.

## మళ్లీ తిరుమల ఆలయంపై వెళ్లిన విమానం

అమరావతి,తిరుమలలో శ్రీవారి ఆలయం నుంచి విమానం మళ్లీ ప్రయాణించింది. గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఆలయంపై నుంచి దూసుకెళ్లింది. ఆలయంపై నుంచి విమానాలు వెళ్లడం ఆగమశాస్త్రానికి విరుద్ధం. ఈ వ్యవహారంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటికే నో ఫ్లయింగ్ జోన్‌గా తిరుమలను ప్రకటించాలని అనేక సార్లు కేంద్ర పౌర విమానయాన శాఖను తిరుమల తిరుపతి దేవస్థానం కోరింది. అయినా, తమ విజ్ఞని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడింది. ఇటీవల శాఖ ప్రస్తుత మంత్రి, ఏపీ నేత రామ్మోహన్ నాయకుడు సైతం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు లేఖ రాశారు. ఇటీవల తరుచుగా విమానాలు శ్రీవారి ఆలయంపై నుంచి వెళ్తున్నాయి. అయితే, గతంలో పోలిస్తే ఇవాళ గోపురానికి సమీపంపైనే విమానం వెళ్లింది. ఈ చర్యపై భక్తులు మండిపడుతున్నారు. కేంద్ర పౌర విమానయాన మంత్రి వెంటనే స్పందించి తిరుమల దేవస్థానాన్ని నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.

## భిక్షగాళ్లను వదిలిపెట్టని...

నంద్యాల:నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియపై వైసీపీ నియోజకవర్గ నాయకుడు భూమా కిశోర్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అహోబిలం మెట్లపై అడుక్కుంటున్న వాళ్లను కూడా వాటా అడుగుతోందని అఖిలప్రియపై భూమా కిశోర్ తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీ కెనాల్‌కు సాగునీళ్లు విడుదల చేయకపోతే, వైసీపీ నేతలు రైతుల కోసం మాట్లాడకుండా గాడిదలు కాస్తున్నారా? అని అఖిలప్రియ ప్రశ్నించిన నేపథ్యంలో కిశోర్‌రెడ్డి ఘాటైన కౌంటర్ ఇచ్చారు.భూమా కిశోర్ మీడియాతో మాట్లాడుతూ లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటూ, ఏమీ చేయకుండా గాడిదలు కాస్తున్నావా? అని నిలదీశారు. కేసీకెనాల్‌కు నీళ్ల వచ్చాయని అఖిలప్రియ అనడంలో వాస్తవం లేదన్నారు. సిరివెళ్లలో ఆత్మహత్యలే శరణ్యమని రైతులు హెచ్చరించడాన్ని ఆయన వీడియో ప్రదర్శించారు. ఆళ్లగడ్డలో ఉన్నావు కదా, గాడిదలు కాస్తున్నావా? అని ప్రశ్నించారు. పనికి మాలిన ప్రభుత్వం, పని చేయడం లేదని మీ తమ్ముడు జగత్‌విఖ్యాత్‌రెడ్డి చెబుతున్నారని అఖిలప్రియకు గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం పనికిమాలినదని మీరే ఒప్పుకుంటున్నప్పుడు, ఇక అధికారంలో వుండడం ఎందుకని ఆయన నిలదీశారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ గాడిదలు కాస్తున్నారని మీరు చెబుతున్నట్టే కదా అని ఆయన అన్నారు. రైతుల గురించి గింజుకుంటున్నారే, మరి రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ ఎక్కడికి పోయాయని ఆయన నిలదీశారు. రైతులకు పంటల బీమా ఏమైందని ఆయన ప్రశ్నించారు. గాడిదలు కాస్తున్నారా? అని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వ దరిద్ర పరిపాలన ఏ విధంగా ఉందో ఒక్కసారి ఆళ్లగడ్డ ప్రజల్ని అడగాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఎక్కడికైనా పోయి భూమా అంటేకిలో చికెన్‌పై రూ.10 వసూలు చేస్తున్నారని ఛీ కొడుతున్నారని ఆయన అన్నారు. రంజాన్ సమయంలో కూడా తమను మనశ్శాంతిగా బతకనివ్వకుండా, చికెన్ దుకాణాల్ని సీజ్ చేస్తున్నారని ముస్లింలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఏ వ్యాపారాల్ని చేసుకోకూడదా? అని ఆయన నిలదీశారు.ఈ మధ్య అహోబిలం వెళ్లామని, తమకు భక్తులు వేసే భిక్షంలో కూడా వాటా అడుగుతున్నట్టు భిక్షగాళ్లు చెప్పారని ఎమ్మెల్యే అఖిలప్రియపై సంచలన ఆరోపణ చేశారు. వెయ్యి రూపాయిలు భిక్షగాళ్లు సంపాదిస్తే, అందులో రూ.800 తీసుకుని, కూలి కింద రూ.200 ఇస్తున్నారని తమతో చెప్పారని భూమా కిశోర్ ఆరోపించడం రాజకీయ దుమారం రేపుతోంది. అహోబిలం మెట్లపై అడుక్కునే వాళ్లను కూడా వాటా అడిగే పరిస్థితికి దిగజారిపోయారని తీవ్ర ఆరోపణలు చేయడం గమనార్హం.

## విద్యార్థులకు శుభవార్త...

హైదరాబాద్, తెలంగాణలోని విద్యార్థులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. స్కాలర్‌షిప్స్, ట్యూషన్ ఫీజుల దరఖాస్తు గడువు మరోసారి పొడిగిస్తున్నట్లు వెల్లడించింది. రాష్ట్రంలో ప్రస్తుత విద్యాసంవత్సరానికి అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగులు, ఈబీసీ విద్యార్థుల బోధన ఫీజులు, ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మే 31 వరకు అవకాశం కల్పించింది. ఈ మేరకు ఎస్సీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ఎన్.శ్రీధర్ ఆదేశాలు జారీ చేశారు. వాస్తవానికి దరఖాస్తు ప్రక్రియ గడువు మార్చి 31తో ముగియనుంది. అయితే మరో మూడునెలలపాటు పొడిగించింది. ఇప్పటికే డిసెంబరు 31తో ముగియాల్సిన గడువును తర్వాత జనవరి 31 వరకు, ఆ తదుపరి మార్చి 31కి వరకు మరోసారి పొడిగించింది. తాజాగా మరోసారి అవకాశం కల్పించింది. కొన్ని ప్రొఫెషనల్ కోర్సుల ప్రవేశాలు ఆలస్యం కాగా, ఆయా ప్రవేశాల సమాచారం ప్రభుత్వానికి రావడంలో ఆలస్యమైంది. దీంతో అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోయారు. కొత్తగా కోర్సుల్లో చేరిన విద్యార్థులు దాదాపు 5 లక్షల మందికిపైగా ఉంటారని అంచనా. ఇప్పటికి 10 లక్షల వరకు దరఖాస్తులు అందాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మే 31 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. 2024-25 విద్యాసంవత్సరానికి 11,88,120 మంది విద్యార్థులకు గాను 10,34,074 మంది దరఖాస్తు చేశారు. ఎంబీబీఎస్, పీజీ మెడికల్ ప్రవేశాలు ఇంకా పూర్తికానందున విద్యార్థుల వివరాలను కాళోజీ వర్సిటీ ఎస్సీ సంక్షేమశాఖకు ఇవ్వలేదు. వివరాలు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు దరఖాస్తు చేయడానికి వీల్లేకుండా పోయింది. దీంతో విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి మే 31 వరకు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోలేకపోయినవారు ఈ-పాస్ వెబ్‌సైట్ ద్వారా కళాశాలల యాజమాన్యాలు మే 31 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

## బంగ్లాకు జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, బంగ్లాదేశ్ 53వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని మోదీ బంగ్లా తాత్కాలిక అధినేతకు లేఖ రాశారు. బంగ్లాదేశ్ 53వ జాతీయ దినోత్సవం జరుపుకున్న సందర్భంగా గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత ముహమ్మద్ యూనస్‌కు లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానంగా 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం అవిచ్ఛిన్న స్ఫూర్తిని భారతదేశం-బంగ్లాదేశ్ సంబంధాలకు పునాదిగా అభివర్ణించారు. ఆ దేశ స్థాపనలో భారతదేశం పాత్రను బంగ్లాదేశ్‌కు గుర్తు చేశారు. బంగ్లాదేశ్‌లో షేక్ ముజిబురాహ్మాన్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో లేఖలో విముక్తి యుద్ధం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. షేక్ హసీనా ప్రభుత్వాన్ని పడగొట్టి తాత్కాలిక ప్రభుత్వాధినేతగా యూనస్ మహమ్మద్ బంగ్లాదేశ్ లో అధికారం చేపట్టిన నాటి నుంచి ఆ దేశంలో హిందువులపై హింస చర్చనీయాంశంగా మారింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక నివేదికల ప్రకారం, ఆగస్టు 2024 నుంచి ఫిబ్రవరి 2025 మధ్య బంగ్లాదేశ్‌లో మైనారిటీ-లుగా ఉన్న హిందువులపై 2,374 కి పైగా హింసాత్మక దాడులు జరిగాయంటేనే పరిస్థితి తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ కారణంగానే చిరకాల మిత్రులైన భారత్, బంగ్లాల మధ్య దూరం పెరుగుతూ వస్తోంది. ఇలాంటి సమయంలో స్నేహ హస్తం అందించేందుకు ఇండియా ఎల్లప్పుడూ సిద్ధమనే సంకేతం పంపిస్తూ లేఖ రాయడం విశేషం.

## ఎవర్ని మెప్పించడానికి..?

హైదరాబాద్,నేను కేసీఆర్ అంత మంచోడ్ని కాదు, మేం అధికారంలోకి వస్తే ఎవర్నీ వదిలిపెట్టం.. ఇలాంటి డైలాగులతో కేటీఆర్ ఎవర్ని మెప్పించాలనుకుంటున్నారు..? ఇప్పటికే కొంతమంది నాయకులు చేజారారు, కేడర్ కూడా పార్టీకి దూరమవుతోంది. ఈ దశలో కాంగ్రెస్ పై, సీఎం రేవంత్ రెడ్డిపై పదే పదే తీవ్ర విమర్శలు చేస్తూ హైలైట్ కావాలనుకుంటున్నారు కేటీఆర్. బీఆర్ఎస్ రజతోత్సవ సభతో అయినా కేడర్ లో కాస్త ఉత్సాహం వస్తుందేమోనని ఆయన ఆశ. కానీ ఆ ఆశ నెరవేరేలా లేదు.

టార్గెట్ రేవంత్..

తెలంగాణలో బీఆర్ఎస్ తిరిగి పుంజుకోగలదా..? ఆ పార్టీ నేతలు మాత్రం పైకి మేకపోతు గాంభీర్యం చూపిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పని అప్పుడే అయిపోయిందని రాబోయేది తమ ప్రభుత్వమేనని చెప్పుకుంటున్నారు. అందులోనూ అధికారానికి దూరంగా ఉండాలంటే కేటీఆర్ లాంటి నాయకులకు అస్సలు కుదరట్లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోపే ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు ఎక్కుపెట్టారు కేటీఆర్. సీఎం విఫలమయ్యారని, ఆయనకు పార్టీలో ఎవరి సపోర్ట్ లేదని బురదజల్లాలనుకున్నారు. కాంగ్రెస్ లో రేవంత్ రెడ్డిని ఒంటరిని చేయాలనేది బీఆర్ఎస్ ఎత్తుగడ. అందుకేసం సోషల్ మీడియా ద్వారా పదే పదే తప్పుడు ప్రచారం చేసింది. చివరకు పెయిడ్ జర్నలిస్ట్ లతో చేసిన ఎత్తుగడలు కూడా విఫలమయ్యాయి. తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సాక్షాత్తూ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు కూడా.

వరుస ఓటములతో కుదేలు

వరుసగా రెండేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ని ప్రజలు 2023 ఎన్నికల్లో నిర్ద్వందంగా తిరస్కరించారు. అప్పటికీ ఆ పార్టీలో మార్పు రాలేదు. దీంతో ఆ తర్వాత జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ కి పెద్ద షాకిచ్చారు. ఆ ఓటమిని కూడా మసిపూసి మారేడుకాయ చేయాలనుకున్నారు కేటీఆర్. జనంలోకి రాని కేసీఆర్, ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఇరుక్కున్న కవిత.. ఇలా బీఆర్ఎస్ ప్రతిష్ట ఎప్పుడో మంటగలిసి పోయింది. భవిష్యత్ నాయకుడిగా చెప్పుకుంటున్న కేటీఆర్ దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. అటు హరీష్ రావు నుంచి ఆపద ఉందని తెలిసినా ఏమీ చేయలేని పరిస్థితుల్లో ఉన్నారు కేటీఆర్. అందుకే ఆయన త్వరలో పాదయాత్ర చేపడతానని ప్రకటించారు.

కేసీఆర్ కే ప్రజలు గుర్తొస్తున్నారు..

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ఇప్పుడు కేసీఆర్ గుర్తొస్తున్నారనేది కేటీఆర్ వ్యాఖ్యానం. కేసీఅర్ ని ఎందుకు ముఖ్యమంత్రి చేసుకోలేకపోయామా అని వారు బాధపడుతున్నారట. ఆ మాటకొస్తే రాష్ట్ర ప్రజలే ఇప్పుడు కేసీఆర్ కి గుర్తొస్తున్నారు. ప్రజలను ఎందుకు దూరం చేసుకున్నామా అని ఆయన బాధపడుతూ ఉండొచ్చు. అధికారం పోయిందని కేటీఆర్ అంతకంటే ఎక్కువ బాధపడుతూ ఉండొచ్చు. అది బాధే కానీ, పశ్చాత్తాపం కాదని ఆయన పలుమార్లు తన మాటలతో రుజువు చేశారు కూడా. ఓటములనుంచి గుణపాఠాలు నేర్చుకుని ప్రజల్లోకి రావాలి కానీ, ప్రజలు కాంగ్రెస్ చేతిలో మోసపోయారంటూ తమని తాము కవర్ చేసుకోవాలని చూడటం కేటీఆర్ అవివేకం. అయినా ప్రజల ముందు గంభీరంగా ఉండాలి. ఓడిపోయినా తమ తప్పేమీ లేదని చెప్పుకోవాలి, కేడర్, లీడర్ చేజారకుండా చూసుకోవాలి. అందుకే కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తుంటారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా గులాబీ జెండా రెపరెపలాడుతుందని సవాళ్లు విసురుతున్నారు.త్వరలో జరగబోతున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం కరీంనగర్ లో నిర్వహించగా ఆ సమావేశంలో కేటీఆర్

# ఈ కాలుష్యంలో మన వాటా ఎంత?



హైదరాబాద్,ప్రపంచ పర్యావరణానికి ప్రజారోగ్యానికి ప్లాస్టిక్ తీవ్ర హాని కల్పిస్తుంది. జీవజాతి మనుగడనే ప్రశ్నార్థకంలోకి నెట్టేస్తున్న ప్లాస్టిక్ భూతం, మానవ జీవితాల్లోకి శరవేగంగా చొచ్చుకొస్తోంది. ఇంగ్లాండులోని లీడ్స్ యూనివర్సిటీ పరిశోధకులు గత సంవత్సర అధ్యయనం ప్రకారం ప్రపంచంలో ఏటా 25.1 కోట్ల టన్నుల ప్లాస్టిక్ తయారవుతుంది. ఇలా పుట్టుకొచ్చిన ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, సమర్థ నిర్వహణకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కంకణబద్ధం కావలసిన సమయం ఆసన్నమైంది.ప్రపంచాన్ని ప్లాస్టిక్ కాలుష్యంతో ముంచి వేయటంలో అనేక దేశాల కంటే మన భారతదేశం ప్రపంచంలో మొద టి స్థానంలో ఉంది అని ప్రఖ్యాత నేచర్ జర్నల్ తాజా అధ్యయనం తేల్చింది. ఇలా మన తర్వాత స్థానాల్లో నైజీరి యా, ఇండోనేషియా, చైనాలు ఆ పాపాన్ని పంచుకుంటున్నాయని, ఈ అధ్యయనాన్ని నిర్వహించిన లీడ్స్ విశ్వ విద్యాలయం పరిశోధకులు వెల్లడించారు. మానవాళికే కాకుండా ఇతర జంతు జాలానికి, పర్యావరణానికి కూడా ప్లాస్టిక్ పెనుముప్పుగా పరిణమిస్తుంది. ఈ పాపంలో మన వాటా ఎక్కువగా ఉన్నందున తగ్గించుకోవడానికి మనం ఏం చేయాలో ఆలోచించుకోవాల్సిన తరుణమిది.

ప్లాస్టిక్ బాంబుపై కూర్చున్నాం

ప్రపంచంలో అత్యంత అధికంగా ప్లాస్టిక్ ఉత్పత్తి చేసేవి ధనిక దేశాలు.. కానీ వాటిలో ఒక్కటి కూడా టాప్ 90 కాలుష్యకారక దేశాల జాబితాలో లేవు. సుమారు 69 శాతం ప్రపంచ ప్లాస్టిక్ కాలుష్యం కేవలం 20 దేశాల నుంచి వస్తోంది. ఇవన్నీ అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలే కావడం గమనార్హం! ధనిక దేశాల్లో ప్లాస్టిక్ వ్యర్థా ల సేకరణ వాటి నిర్వహణ సమర్థంగా సాగుతుండటమే ఇందుకు కారణంగా ఈ అధ్యయనం అభిప్రాయపడుతోంది. భారతదేశంలో ఏటా 58 లక్షల టన్నుల ప్లాస్టిక్‌ను కాలుస్తున్నాం. మరో 35 లక్షల టన్నుల ప్లాస్టిక్‌ను పర్యావరణంలోకి (భూమి, నీరు, గాలిలోకి) వదులుతున్నాం. మొత్తంగా ఏడాదిలో సుమారు 90 లక్షల టన్నులకు పైగా ప్లాస్టిక్ భూతాన్ని ఈ ప్రపంచం మీదకు వదులుతున్నాం. ఆ మధ్య మన దేశ అత్యున్నత న్యాయస్థానం ఆవేదన వ్యక్తం పరచినట్లు.. మనం ప్రస్తుతం ప్లాస్టిక్ బాంబుపై కూర్చున్నాం! ఆ మహమ్మారిని కట్టడి చేయడంలో విఫలమైతే అణ్వస్త్రాలను మించిన ముప్పును భావితరాలు ఎదుర్కోక తప్పదు. ఇంతటి దుర్భర దుస్థితి దాపురించకూడదంటే? ఎవరికి వారు ప్లాస్టిక్ వినియోగాన్ని వీలైనంత మేరకు తగ్గించాలి. సంబంధిత వ్యర్థాల సద్వినియోగం పట్ల పాలకులు ప్రతి ఒక్కరూ నేను సైతం అంటూ సామాజిక బాధ్యతతో శ్రద్ధ వహించాలి.

ప్లాస్టిక్ భూతానికి ముగింపు..

ప్రపంచాన్ని వణికిస్తున్న ఈ తీవ్రత దృష్ట్యా ప్లాస్టిక్ భూతానికి ముగింపు పలికేందుకు జరిగిన అంతర్జాతీయ ఒప్పంద రూపకల్పనకు 170కి పైగా దేశాలు చర్చలు జరిపాయి. కానీ ఏకాభిప్రాయం కుదరలేదు. ఆ ఒడంబడిక చిత్తశుద్ధితో ఎంత త్వరగా సాకారమైతే ప్రపంచ జీవజాతుల, మానవ మనుగడకు అంత మంచిది. ప్రమాదకర ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలపై పరిశోధనలకు చేయూత నివ్వాలి. ప్లాస్టిక్ వ్యర్థాలతో రోడ్ల నిర్మాణం ద్వారా ఖర్చు తగ్గిస్తూనే, నాణ్యతను పెంచవచ్చనే విదేశాల అనుభవాలతో పాఠం నేర్చుకోవాలి. ప్లాస్టిక్ వ్యర్థాలతో డీజిల్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తే, వ్యర్థాలను సంపద సృష్టికి వినియోగించుకోవచ్చు. ఇలా ప్లాస్టిక్ నియంత్రణ నియమాలన్నీ సక్రమంగా అమలయ్యేలా చేస్తూ దాని వాడకం వల్ల కలిగే సమస్యలపై ప్రజలలో అవగాహన పెంచాలి. ప్రపంచ, దేశీయ పాలకులు, పాలితులు చిత్తశుద్దితో కంకణ బద్దులైతేనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయి. అంతేకాదు సాధ్యమైన మేరకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, ప్లాస్టిక్ వ్యర్థాలను బహిరంగంగా పారేయకుండా సరియైన నిర్వహణకు అందజేయటం ప్రతి ఒక్కరి బాధ్యత. ఇలా భావితరాల నెత్తిన ప్లాస్టిక్ బాంబ్ నుండి ప్రభుత్వాలు రక్షణ కల్పించడానికి ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, సమర్థ నిర్వహణకు ప్రభుత్వాలు ఇన్నాళ్ల నిర్లక్ష్యం వీడి చిత్తశుద్ధితో కంకణబద్ధం కావలసిన తరుణమిది. పొంచి ఉన్న ప్రమాదాన్ని గ్రహించి అవగాహన, చైతన్యం పెంచుకొని ప్రజలు కూడా మేము సైతం అంటూ బాధ్యతగా వ్యవహరించాల్సిందే.

# క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కార బాధ్యత

అమరావతి,రెండ్రోజుల కలెక్టర్ల సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వేసవి మంచినీటి ఎద్దడి సహా అనేక నిర్ణయాలు తీసుకున్నారు. కలెక్టర్లు ప్రధానంగా క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సిఎం చంద్రబాబు సూచించారు. విధానపర నిర్ణయాలను పక్కన పెట్టి సాధారణ సమస్యల విషయంలో తోణ చర్యలకు ఉపక్రమించాలని వారికి దిశానిర్దేశం చేశారు. అదే సమయంలో ఆదాయం పెంచే విషయాలపైనా వారికి లక్ష్యాలను ఇధించారు. ఖజానాను నింపే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లపైన పెడుతోంది. కలెక్టర్ల సదస్సు రెండోరోజైన బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ అంశంపైనే ప్రధానంగా దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్లు కూడా తమ జిల్లాల్లో ఆదాయ సముపార్జనకు ఉన్న అవకాశాలను, తీసుకునే చర్యలను వివరించారు. మొండి బకాయిల వసూళ్లలో అవసరమైతే కలెక్టర్లు సంబంధిత శాఖలకు సహకరించాలని, ఈ విషయంలో కఠింసగా వ్యవహరించాలని సిఎం సూచించినట్లు తెలిపింది. గనులకు అనుమతులు, నిబంధనలను అతిక్రమించి తవ్వకాలు జరుపుతుండడం, ఇసుక తవ్వకాల్లో డీసిల్టేషన్ విధానం వంటి వాటిని కూడా సక్రమంగా అమలు చేసి ఆదాయానికి గండి పడకుండా చూడాలని భావిస్తున్నారు. ఆదాయానికి ఏఐ జిల్లాల్లో ఆదాయం తగ్గకుండా చూసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సు వినియోగించుకునే అంశం కూడా చర్చకు వచ్చింది. ఎక్కడ నుంచి ఎంత ఆదాయం రావాల్సి ఉంటుంది, ఎంత వస్తోందన్నది కూడా ఏఐ సహకారంతో గుర్తించవచ్చునని, అందుకే ఈ విధానంపైనా దృష్టి సారించాలని దిశానిర్దేశర చేసినట్లు- తెలిసింది. అదే విధంగా వృత్తి పన్నును పెంచాలన్న ప్రతి పాదనల నేపథ్యంలో జిల్లాలలో కూడా దీనిపై దృష్టి సారించాలని చెప్పినట్లు సమాచారం. ఆస్తి పన్ను వసూళ్లను కూడా సీరియస్ గా తీసుకోవాలని, అవసరమైతే చర్యలకు ఉపక్రమిం చాలని కూడా కలెక్టర్లకు సిఎం సూచించినట్లు తెలిసింది. వ్యాపార, వాణిజ్య సంస్థలు, వ్యక్తుల నుంచి జిఎస్టి బకాయిలు పెరుగుతున్నాయని, వాటిని పూర్తిగా వసూలు చేసేందుకు కూడా సహకరించాలని కోరారు. జిల్లాలో పలు హోటళు రెస్టారెంట్లు రిజిస్ట్రేషన్ కూడా చేసుకోకుండా నడుస్తున్నాయని, వాటిని తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకునేలా చూడాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

# నాలుగు చక్రాల బుల్డోజర్ న్యాయం



న్యూఢిల్లీ,దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఇప్పుడు బుల్డోజర్ న్యాయం నాలుగు చక్రాలపై విచ్చలవిడిగా నడుస్తోంది. దీనికి బ్రేకులు లేవు. న్యాయస్థానాలు ఇచ్చిన ఆదేశాలు అందేలోగా ఈ బుల్డోజర్ అంతా నేలమట్టం చేసి ఎంచక్కా వెళ్లిపోతుంది. దీని చక్రాల కింద శిథిలమైన నివాసాల పునాదులు ఎందరినో నిరాశ్రయులను చేస్తున్నాయి. బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే ఇలాంటి దారుణ సంఘటనలు జరగడం విశేషం. మహారాష్ట్రలో గత వారం రోజుల్లో కొన్ని వర్గాల మధ్య చెలరేగిన సంఘర్షణలు నిందితుల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేయడానికి దారితీశాయి. కోర్టునుంచి స్టే వచ్చేలోగా కొన్ని గంటల్లోనే ఇళ్లు నేలమట్టం కావడం చర్చనీయాంశం అవుతోంది. కమలనాథుల ఏలుబడిలో కోర్టు ఉత్తర్వులకు కూడా విలువ లేకుండా పోయిందా? అన్న ప్రశ్న తలెత్తక మానదు.మహారాష్ట్రలోని శంభాజీనగర్‌లో 18వ శతాబ్దానికి చెందిన మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలని ఒక వర్గనుంచి డిమాండ్లు ఎక్కువ కావడం, దానిని మరోవర్గం వ్యతిరేకించడం, ఈలోగా మతపరమైన వస్తువులు దహనం చేసినట్టు కొంతమంది సామాజిక మాధ్యమాల ద్వారా వదంతులు వ్యాప్తి చేయడం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. మైనారిటీ డెమోక్రాటిక్ పార్టీ నాయకుడు ఫరీమ్ ఖాన్, మరో నిందితుడు యూసఫ్ షేక్ ఈ వదంతులు వ్యాప్తి చేశారని పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అంతేకాదు వారి నిర్మాణాలను కూల్చివేయడానికి సిద్ధమయ్యారు. దీంతో వీరు ముంబై హైకోర్టును ఆశ్రయించగా కోర్టునుంచి స్టే ఉత్తర్వులు వచ్చేలోపుగానే ఫరీమ్ ఖాన్ ఇళ్ల నిర్మాణాలన్నీ బుల్డోజర్‌తో కూల్చివేశారు. మరో నిందితుడు యూసఫ్ షేక్ ఇళ్లనిర్మాణం మాత్రం కోర్టు ఆదేశాలతో కూల్చకుండా అధికారులు ఆపేశారు. దీనిపై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇళ్ల యజమానులను విచారించకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడాన్ని తప్పుపట్టింది. కూల్చివేతలు చట్టవిరుద్ధంగా జరిగినట్టు నిరూపణ అయితే జరిగిన నష్టపరిహారం అధికారులు చెల్లించవలసి వస్తుందని హెచ్చరించింది. ఇదే విధంగా మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్ షిండేను ద్రోహి అని ప్రముఖ స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా వ్యాఖ్యానించడంతో ఆయన ప్రదర్శన ఇచ్చిన హాబిటాట్ క్లబ్ నిర్మాణాన్ని బృహన్ ముంబై కార్పొరేషన్ కూల్చివేసింది.దీన్ని బట్టి పాలకవర్గాలను తీవ్రంగా వ్యతిరేకించే వారి ఇళ్లు బుల్డోజర్లతో నేలమట్టం కాకతప్పదు అన్న ఒక హెచ్చరిక ప్రజలకు అందుతోంది.ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ నేతృత్వం లోని ప్రభుత్వం మొదలు పెట్టిన ఈ బుల్డోజర్ న్యాయం ఉత్తరప్రదేశ్‌ను దాటి మధ్యప్రదేశ్‌లోకి తరువాత మహారాష్ట్ర వంటి కమలనాథుల పాలిత రాష్ట్రాల్లోకి కార్చిచ్చులా వ్యాపిస్తోంది. అక్రమ నిర్మాణాలు కావచ్చు లేదా నిందితులు నేరస్థులు కావచ్చు.. అన్నిటికీ బుల్డోజర్ తీర్పు చెప్పడం మన ప్రజాస్వామ్య దేశం లో ఎంతవరకు న్యాయం? 2022లో సుప్రీం కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోకుండా ఢిల్లీ జహంగీర్‌పురిలో ఉత్తర ఢిల్లీ నగరపాలక సంస్థ బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం సంచలనం కలిగించింది. ముస్లింలపై విద్వేషకాండే ఈ కూల్చివేతలకు కారణం. లౌజిహాద్, హిజాబ్ వ్యతిరేకత వంటి కుట్రలు, కుయుక్తుల తర్వాత అల్లర్లలో పాల్గొన్నారన్న సాకు చూపించి ముస్లింల నివాసాలను నేలమట్టం చేసేశారు.మధ్యప్రదేశ్‌లో కూడా ఇలాంటి సంఘటనలు దారుణంగా జరిగాయి. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే దాని వెనుక ఉన్న కారణాలేమిటో, ఎవరి ప్రమేయం ఉందో లోతుగా దర్యాప్తు చేసి నిజాల నిగ్గుతేల్చడం, ఆ తరువాత న్యాయస్థానాలు ఇచ్చే తీర్పులను శిరసావహించడం పాలకవర్గాల ప్రథమ కర్తవ్యం. కానీ ఎలాంటి విచారణ లేకుండా కేవలం మతోన్మాదంతో ఆటవిక న్యాయం అనుసరించడం నాగరికుల లక్షణం కాదు. దేశంలో మత సామరస్యాన్ని కాపాడాలనీ, విద్వేషాలను రగిలించకూడదనీ, లౌకికవాదం ముఖ్యమని రాజ్యాంగం చెబుతోంది. కానీ కొంతమంది పాలకులకు ఇది తలకెక్కడం లేదు. తమను ఎవరు విమర్శించినా, పాలనలోని లోపాలను ఎత్తిచూపినా తట్టుకోలేకపోతున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు తన లోపాలను ఎత్తిచూపే ఆర్‌కె లక్ష్మణ్ కార్టూన్ ఏదైనా ఒకరోజు రాకపోతే ఫోన్ చేసి అడిగేవారట. ఆ కార్టూన్ ద్వారా తమ పాలనలోని లోపాలను సరిదిద్దుకునే వారట. లోపాలను అంగీకరించడం, హాస్యాన్ని, ఆనందంగా ఆస్వాదించడం, వ్యంగ్య వ్యాఖ్యల్లోని భావాలను అర్థం చేసుకోవడం తదితర ఉదాత్త లక్షణాల నాయకులు ఇప్పుడు కనిపిస్తారా? స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా హాస్య ప్రదర్శనలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను గద్దార్ (ద్రోహి) అని వ్యాఖ్యానించడం ఇప్పుడు పెద్ద రాద్ధాంతంగా తయారైంది.ఆ సెటైర్ అర్థమైంది కానీ దేనికైనా పరిమితి ఉండాలని షిండే వ్యాఖ్యానించారు. ఇది షిండే వ్యాఖ్య వరకు పరిమితం కాలేదు. ఆయన కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు. దీన్ని బట్టి మనకు అర్థమైనదేంటంటే పాలకుల ఒంటిమీద ఈగ కూడా వాలకూడదు. అలా జరిగితే విధ్వంసం తప్పదు. పైగా ఈ విధ్వంసాన్ని సమర్థించే నాయకులే ఎక్కువగా ఉండడం మరీ చోద్యం. బిజెపి ఎంపి, బాలీవుడ్ నటి కంగనా రనౌత్ కునాల్ కామ్రా వేదికను కూల్చడం సరైన చర్యే అని కితాబు ఇచ్చారు. కేవలం రెండు నిమిషాల ఫేమ్ కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయాలా అని విమర్శించారు. గతంలో కంగనా రనౌత్ మూవీ మాఫియా కంటే పోలీస్‌లంటేనే భయంగా ఉందని వ్యాఖ్యానించడం, దానికి ఆమె కార్యాలయంలోని కొంతభాగం కూల్చివేతకు గురికావడం తెలిసిందే. చట్టపరంగా దోషులను శిక్షించాలనే నీతికి నిలువెత్తు సమాధికట్టి బుల్డోజర్ల న్యాయం ఏలుబడి సాగిస్తుంటే ఎవరు ఆపగలరు? దీనికి పరిష్కారం చూపేది ప్రజలే !

## కొత్తగా 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల మంజూరు

హైదరాబాద్,కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లకు లైన్ క్లియర్ అయ్యింది. తెలంగాణలో ఏప్రిల్ 1 నుంచి 14 పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. కొత్తగా ఏర్పాటు కానున్న 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో హైదరాబాద్‌లో13, వరంగల్ అర్బన్‌లో ఒక స్టేషన్ ఏర్పాటు- చేయనున్నారు. 2020లో 14 కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు జరిగాయి. కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల విభజన, ప్రాంతాలు, బదలాయింపు పనులన్నీ ప్రస్తుతం పూర్తయ్యాయి. దీంతో కొత్త స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతులు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వి, ఎక్సైజ్ శాఖ కమిషనర్ చెవ్వూరు హరికిరణ్ ఆమోద ముద్ర వేశారు. కొత్త పోలీస్ స్టేషన్లను ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అడిషనల్ కమిషనర్ అజయ్‌రావు.. ఆయా డిప్యూటీ కమిషనర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ స్టేషన్లకు అద్దె భవనాలను గుర్తించాలని కమిషనర్ అదేశాలు ఇచ్చారు. కొత్తగా ఏర్పాటు కానున్న ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లకు బంజారా హిల్స్, చిక్కడ్‌పల్లి, గండిపేట్, కొండపూర్, పెద్ద అంబర్‌పేట్ , కూకట్‌పల్లి, అమీన్‌పూర్, హసన్‌పర్తి ఎ-క్సైసజ్ పోలీస్ స్టేషన్లకు అద్దె భవనాల గుర్తింపు పూర్తయింది. అద్దె భవనాలు లభించని మారేడ్‌పల్లి, మీర్‌పేట్, కొంపల్లి, కాప్రా, నాచారం, అల్వాల్ కొత్త ఎ-క్సైసజ్ పోలీస్ స్టేషన్లు.. ప్రస్తుతం ఉన్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలోని ప్రత్యేక గదుల్లో ఏర్పాటు కానున్నాయి.

## అనపర్తిలో వైసీపీకి బిగ్ షాక్

కాకినాడ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుసగా షాక్‌లు తగులుతూనే ఉన్నాయి.. ఇప్పటికే ఎంపీలు మొదలుకొని.. ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు.. మాజీ ఎమ్మెల్యేలు, కీలక నేతలు, కిందిస్థాయి ప్రజాప్రతినిధులు ఇలా ఎంతో మంది.. పార్టీకి గుడ్‌బై చెప్పి.. కూటమి పార్టీల్లో చేరుతున్నారు.. తాజాగా, తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది.. బిక్కవోలులో పలువురు వైసీపీ ఎంపీటీసీలు పార్టీకి రాజీనామా చేసి.. భారతీయ జనతా పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా వారికి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎంపీపీ ఎన్నికల్లో తొస్సిపూడి ఎంపీటీ-సీ సభ్యురాలు తేతలి సుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా, రిటర్నింగ్ అధికారి ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.. టీ-డీపీ నేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి.. నూతన ఎంపీపీ సుమకు శుభాకాంక్షలు తెలిపారు. దీంతో, రాష్ట్రంలో తొలి బీజేపీ ఎంపీపీగా తేతలి సుమ ఎన్నికయ్యారు. గతంలో వైసీపీ ఎంపీపీ రాజీనామా చేయగా ఆ పదవికి నేడు ఎన్నికలు జరిగిన విషయం విదితమే.. అయితే, అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు ఎంపీపీ స్థానం కోసం.. వైఎస్ఆర్సీపీకి చెందిన పదిమంది ఎంపీటీ-సీలను ప్రలోభాలకు గురిచేసి పార్టీలో చేర్చుకున్నట్టు- బీజేపీ నేతలపై విమర్శలు వినిపిస్తున్నాయి.. కో ఆప్షన్ సభ్యులు ఓట్లతో కలిపి బిక్కవోలు ఎంపీపీ పదవిని బీజేపీ దక్కించుకుంది.. రాష్ట్రంలో బీజేపీ తరపున ఎన్ని-కై-న మొట్టమొదటి ఎంపీపీ స్థానం ఇదే.. తొస్సిపూడికి చెందిన సుమా సూర్య చంద్రారెడ్డి ఎంపీపీగా ఎన్నికయ్యారు.. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కనుసన్నల్లో ఈ వ్యవహారం మొత్తం కొనసాగినట్టు- చెబుతున్నారు.. ఎన్నికకు కొద్దిసేపటి ముందే బీజేపీలో చేరి కండువాలు మార్చుకున్నారు ఎంపీటీ-సీలు..

## పాఠశాల ప్రవేశ వయస్సు ఆరేళ్లు

తిరువనంతపురం, కేరళలో పాఠశాల ప్రవేశ వయస్సు ఆరేళ్లుగా మార్చవచ్చని మంత్రి వి. శివన్‌కుట్టి అన్నారు. అధికారిక విద్య కోసం ప్రస్తుతం రాష్ట్రంలో పాఠశాల ప్రవేశ వయస్సు ఐదు సంవత్సరాలుగా ఉంది. దీనిని 2026-27 విద్యా సంవత్సరం నుండి ఆరు సంవత్సరాలకు పెంచవచ్చని మంత్రి తెలిపారు. ఆరు సంవత్సరాల వయస్సు తర్వాత పిల్లలు అధికారిక విద్యను అభ్యసించేందుకు సిద్ధంగా ఉంటారని శాస్త్రీయ అధ్యయనాలు సూచిస్తున్నాయని ఆయన తెలిపారు. అందుకే విద్యాపరంగా అభివృద్ధి చెందిన అన్ని దేశాలు అధికారిక విద్యలో ప్రవేశ వయస్సును ఆరు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. కానీ కేరళ సమాజం ఐదు సంవత్సరాల వయస్సులో పిల్లలను మొదటి తరగతిలో చేర్చుకుంటోందని, అయితే ఆరేళ్ల వయస్సులోనే పెద్ద సంఖ్యలో పిల్లలు పాఠశాలలో చేరుతున్నారని తెలిపారు. ప్రస్తుతం 50 శాతం కంటే ఎక్కువ మంది పిల్లలు ఆరు సంవత్సరాల వయస్సు తర్వాత పాఠశాలకు హాజరవుతున్నారని, దీనిని ప్రోత్సహించాలని మంత్రి శివన్‌కుట్టి అన్నారు.

## జగన్ కి అర్థమవుతోందా ?

హైదరాబాద్,తెలుగు నాట బలంగా వేళ్లూనుకోవాలని జాతీయ పార్టీ బీజేపీ భావిస్తోంది. బీజేపీకి ప్రాంతీయ పార్టీలు అవరోధంగా ఉంటున్నాయి. దేశంలో ప్రాంతీయ పార్టీలు పెద్ద ఎత్తున పుట్టుకుని రావడానికి కారణం కాంగ్రెస్ అయితే వాటిని నెమ్మదిగా బలహీనం చేయడమే బీజేపీ టార్గెట్ గా ఉంది. యూపీలో బీఎస్పీ పూర్వం ప్రభావాన్ని చూపించలేకపోతోంది.ములాయం సింగ్ యాదవ్ ఉన్నప్పటి కంటే అఖిలేష్ యాదవ్ నాయకత్వంలో సమాజ్ వాద్ పార్టీ అంత బలంగా కనిపించడం లేదు అని అంటున్నారు. వరసగా రెండు సార్లు ఆ పార్టీని విపక్షంలో కూర్చోబెట్టేసింది బీజేపీ. ఇక ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ పార్టీని నిన్నటి ఎన్నికల్లో ఓడించింది. మహారాష్ట్రలో బాల్ థాక్రే కాలంలో పులిలా ఉన్న శివసేనను బొమ్మ పులిగా మార్చేసింది బీజేపీ. మరాఠా యోధుడిగా ముద్రపడిన శరద్ పవార్ పార్టీ ఎన్సీపీని వీక్ చేసి పారేసింది.పశ్చిమ బెంగాల్ లో మమతా బెనర్జీ తృణమూల్ కాంగ్రెస్ ని కూడా గట్టిగానే టార్గెట్ చేస్తోంది. బీహార్ లో ఆర్జేడీని ఈసారి అధికారంలోకి రానీయకుండా చేయడానికి సర్వశక్తులు ఒడ్డుతోంది. కర్ణాటకలో జేడీఎస్ రాజకీయం పలచబడిపోయి బీజేపీ పొత్తులో ఉంది. తమిళనాడులో చూస్తే బలమైన డీఎంకే మీద ఇపుడు కమలం పార్టీ ఫుల్ ఫోకస్ పెట్టేసింది.ఇక తెలుగు నాట చూస్తే అత్యంత బలంగా ఉన్న తెలుగుదేశాన్ని మిత్రపక్షంగా చేసుకుంది. జనసేనను నమ్మకమైన నేస్తంగా మార్చుకుంది. ఇపుడు తక్షణ కర్తవ్యం రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న బీఆర్ఎస్ వైసీపీలను వీక్ చేయడం. అపుడే ఆ పొలిటికల్ స్లాట్ లోకి బీజేపీ రాగలుగుతుంది అన్న విశ్లేషణలు ఉన్నాయి.ఈ నేపథ్యంలోనే ఈ మధ్య బీఆర్ఎస్ నుంచి రెండు కీలక పరిణామాలు సంభవించాయని అంటున్నారు. అందులో మొదటిది చెన్నైలో జరిగిన ఇండియా కూటమి కీలక భాగస్వామి అయిన డీఎంకే నిర్వహించిన డీలిమిటేషన్ మీటింగ్ కి బీఆర్ఎస్ హాజరైంది. ఆ విధంగా బీజేపీ వ్యతిరేక కూటమిలో చేరినట్లుగా సంకేతాలు ఇచ్చింది.మరో వైపు చూస్తే కేసీఆర్ బీజేపీని నేరుగా విమర్శించకుండా పొత్తుల గురించి చంద్రబాబు మీద విమర్శలు చేశారు. పొత్తులతో ఆయన ఏపీలో గెలిచారు అని సెటైర్లు వేశారు. దీని పరమార్థం ఏంటి అంటే తెలంగాణాలో ఎన్డీయే కూటమి కడితే టీడీపీని టార్గెట్ చేయడం ద్వారా సెంటిమెంట్ అస్త్రాన్ని తీస్తామని పరోక్షంగా బీజేపీకి చెప్పడమే అని అంటున్నారు.ఒక విధంగా చూస్తే కేసీఆర్ బీజేపీ రాజకీయ అవకాశాలను ఆశలను సరిగ్గానే అర్థం చేసుకుని తగినట్లుగా వ్యవహరిస్తున్నారు అని అంటున్నారు. మరి అదే ఏపీలో చూస్తే వైసీపీ అధినాయకత్వం ఏ విధంగా బీజేపీ

# రెవెన్యూ కోసం ఉత్తమ్, హోం కోసం మల్లు పట్టు! ఇప్పటికి ఖరారైన ఆ నలుగురూ వీరే!



హైదరాబాద్,మంత్రివర్గ విస్తరణ, పునర్వ్యవస్థీకరణకు ముహూర్తం దగ్గర పడుతున్న నేపథ్యంలో కీలకమైన శాఖల కోసం మంత్రులు తమ వంతు ప్రయత్నాలను వేగవంతం చేశారన్న చర్చ నడుస్తున్నది. విస్తరణలో ఇప్పటి వరకూ నలుగురి పేర్లు ఖరారైనట్టు విశ్వసనీయంగా తెలిసింది..తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు మరికొద్ది రోజులే సమయం ఉండటంతో మంత్రులు తమకు కావాల్సిన శాఖల కోసం ఆరాటపడుతున్నారు. కొత్త శాఖల కోసం తమతమ స్థాయిల్లో అధిష్ఠానం వద్ద పైరవీలు చేసుకుంటున్నారు. శాఖల కేటాయింపులు, మార్పులను ఢిల్లీ పెద్దలే చూస్తున్నారు. బుధవారం సాయంత్రం వరకు అందిన సమాచారం ప్రకారం ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి, జీ వివేక్ వెంకటస్వామి, పీ సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ అమేర్ అలీఖాన్ పేర్లు దాదాపు ఖరారయ్యాయని అంటున్నారు.

### పౌర సరఫరాలొద్దు.. రెవెన్యూ ఇవ్వండి!

తన నుంచి పౌర సరఫరాల శాఖ తొలగించి రెవెన్యూ శాఖను కేటాయించాలని నీటి పారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పార్టీ పెద్దలకు వినతి చేశారని తెలుస్తున్నది. ప్రభుత్వానికి, పార్టీకి పేరు తెచ్చేలా పనిచేస్తానని కూడా చెప్పారట. ఒక వేళ రెవెన్యూ ఇవ్వని పక్షంలో ఆర్థిక శాఖనైనా అప్పగించాలని కోరినట్టు తెలుస్తున్నది. హోం శాఖను ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి చూస్తున్నారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా హోం, విద్యా శాఖలను కొత్తగా చేరే వారు లేదా ఉన్నవారిలో ఎవరికైనా ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ఇప్పటి వరకు హోం శాఖ ముఖ్యమంత్రి వద్దే ఉండటంతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ఇబ్బంది రాలేదు. మరో మంత్రికి ఇస్తే ప్రొటోకాల్ పరంగా తనకు అంతగా ప్రాధాన్యం ఉండదని భావించిన మల్లు అప్రమత్తమయ్యారని తెలుస్తున్నది. విద్యుత్ శాఖ స్థానంలో తనకు హోం కేటాయించాలని అధిష్ఠానం వద్ద పట్టుబట్టినట్టు చెబుతున్నారు. తన వినతిని పార్టీ పెద్దలు మన్నిస్తే ప్రొటోకాల్ పరంగా సీఎంతో సమానంగా ఉంటుందనే ధీమాతో ఉన్నట్లు ఆయన సిబ్బంది గుసగుసలాడుతున్నారు. సచివాలయంలో కానీ, బయట కానీ ముఖ్యమంత్రికి ఏ విధమైన ప్రొటోకాల్ ఉంటుందో.. అదే తరహాలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు సైతం ఉన్నాయి. సచివాలయంలో ఆయన చాంబర్ ముందు బ్యారికేడ్లు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రికి నలుగురు పౌర సంబంధాల అధికారులు ఉండగా మల్లు భట్టికి ఇద్దరు ఉన్నారు. ముఖ్యమంత్రి చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (సీపీఆర్వో)కు ఏ విధమైన హోదా ఉందో అదే హోదాను డిప్యూటీ సీఎం వద్ద పనిచేసే ఇద్దరిలో ఒకరికి కల్పించారు.

### పొంగులేటి నుంచి రెవెన్యూ తొలగింపు?

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ శాఖతో పాటు గృహ నిర్మాణం, పౌర సంబంధాల శాఖలను పర్యవేక్షిస్తున్నారు. పదహారు నెలల కాలంలో రెవెన్యూ శాఖను పూర్తిగా బదనాం చేశారనే అపవాదును కాంగ్రెస్ ప్రభుత్వం మూటగట్టుకున్నది. అంతర్గతంగా పెద్ద పెత్తున వివాదాస్పద భూములను సరిచేస్తున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి. వివాదాస్పద భూముల బదలాయింపులో వందల కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయని, బయటకు పొక్కకుండా సర్దుబాటు చేస్తున్నారని గాంధీ భవన్ వర్గాలే కోడై కూస్తున్నాయి. ఆయన ఉన్నంత వరకు చాంబర్‌లోకి అడుగు పెట్టేది లేదని, అవసరమైతే మీ వద్దకు వస్తామని ఇద్దరు ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కొద్ది రోజుల క్రితం స్పష్టం చేశారని విశ్వసనీయ సమాచారం. తమకు తెలియకుండా భూ వివాదాలను చక్కబెడుతున్నారని, ఆ పని పూర్తి అయిన తరువాతే తమకు తెలుస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారని అంటున్నారు. ఇలా తమ ప్రత్యర్థులకు సాయం చేస్తే, వచ్చే ఎన్నికల్లో ఎలా గెలుపొందుతామని ముఖ్యమంత్రి వద్దే ప్రశ్నించినట్టు చర్చ జరుగుతోంది. అధిష్ఠానం కూడా పొంగులేటి నుంచి రెవెన్యూ శాఖను మార్చాలని నిర్ణయం తీసుకుందని అంటున్నారు.

### దేవాదాయానికే కొండా పరిమితం?

కొండా సురేఖ నుంచి అటవీ శాఖను తప్పించి, దేవాదాయ శాఖకు పరిమితం చేయవచ్చని తెలిసింది. పనితీరు బాగా లేదని శాఖను కుదిస్తున్నారని, వాస్తవానికి అది కాదని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. ఐటీ, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి డీ శ్రీధర్ బాబు నుంచి పరిశ్రమల శాఖను తొలగించనున్నారని అంచనా. ఆ శాఖను కొత్తగా మంత్రివర్గంలో చేరే జీ వివేక్ వెంకటస్వామికి ఇచ్చే పరిస్థితులు కన్పిస్తున్నాయని చెబుతున్నారు.

### విస్తరణపై మాదిగల మండిపాటు

మంత్రివర్గ విస్తరణపై మాదిగ కులం ఎమ్మెల్యేలు భగ్గుమంటున్నారు. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో అసలైన మాదిగలు లేరని, అధికారంలోకి తెచ్చిన పాపానికి తమ కులానికి అన్యాయం చేస్తారా? అంటూ మండిపడుతున్నారు. మాదిగ కులానికి చెందిన ఎమ్మెల్యేలు మందుల సామేల్, వేముల వీరేశం, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కవ్వంపల్లి లక్ష్మీనారాయణ, తోట లక్ష్మీకాంత రావు, కాలే యాదయ్య.. పార్టీ పెద్దలు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేకు ఈ విషయంలో ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో 37 లక్షల మంది మాదిగలు ఉన్నారని, మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క మాదిగకు కూడా సీటు ఇవ్వలేదని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో అసలైన మాదిగ ఎమ్మెల్యేకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.

### లంబాడాలను విస్మరిస్తారా?

మంత్రివర్గంలో లంబాడాలు ఒక్కరు కూడా లేరని, ఎస్టీలో గెలిచిన ఎమ్మెల్యేల్లో అత్యధికం లంబాడాలే ఉన్నారని ఆ కులం ఎమ్మెల్యేలు ఢిల్లీలోని పార్టీ ముఖ్యులకు ఫిర్యాదు చేశారు. వచ్చే నెల 3న చేపట్టే విస్తరణలో లంబాడాలకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఎస్టీ రిజర్వుడ్ సీట్లలో లంబాడాలు ఉన్న నియోజకవర్గాల్లోనే పార్టీ గెలుపొందిందని ఆ లేఖలో వివరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో విస్తరణలో మార్పులు ఉంటాయా లేదా అనేది కాంగ్రెస్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# తమిళనాడులో బీజేపీ,అన్నాడీఎంకే పొత్తు యత్నాలు!

చెన్నై: 'పొత్తుల గురించి మాట్లాడటానికి ఎన్నికల తేదీలను ప్రకటించారా? 2019లోగానీ, 2021లోగానీ మేం కూటమి గురించి ఎన్నికల ముందు మాత్రమే మాట్లాడుకున్నాం. కూటమి, సిద్ధాంతం వేరు. మా సిద్ధాంతంలో మార్పులేదు. కూటమికి అప్పటి పరిస్థితులు మాత్రమే ఆధారంగా ఉంటాయి. ఆ పరిస్థితులే కూటమిని నిర్ణయిస్తాయి. ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం ఉంది' అని పళనిస్వామి చెప్పారు. తమిళనాడులో రాజకీయ వాతావరణం హల్‌చల్ చేస్తున్నది. రెండు రోజుల క్రితం అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కే పళనిస్వామి ఢిల్లీ వెళ్లి కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను కలువగా.. గురువారం అదే అమిత్‌షాను కలిసేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కే అన్నామలై ఢిల్లీ రావడం రాజకీయంగా ఆసక్తి రేపింది. మంగళవారం అమిత్‌షాను పళనిస్వామి ప్రైవేటుగా కలిసి సుమారు 15 నిమిషాలు చర్చలు జరిపారు. తమిళనాడులో బీజేపీ, అన్నాడీఎంకే పొత్తును పునరుద్ధరించే విషయంలో ఇద్దరు నేతల మధ్య కీలక చర్చలు సాగినట్టు విశ్వసనీయవర్గాలు చెబుతున్నాయి. మళ్లీ పొత్తు పెట్టుకోవాలంటే కొన్ని నిర్దిష్ట షరతులను పళనిస్వామి ప్రస్తావించినట్టు తెలుస్తున్నది. ప్రత్యేకించి 2026 అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి అన్నాడీఎంకే నాయకత్వం వహించేట్టయితేనే పొత్తుకు ఒకేచెబుతామని తేల్చేసినట్టు సమాచారం. అదే సమయంలో రాష్ట్ర రాజకీయాల్లో అన్నామలై పాత్రను తగ్గించాలన్న డిమాండ్‌ను కూడా అమిత్‌షా ముందు ఉంచారని తెలుస్తున్నది. మరోవైపు కూటమి కట్టే విషయంలో టీటీవీ దినకరన్, వీకే శశికళ, ఓ పన్నీర్ సెల్వం వంటివాళ్లను తాను పట్టించుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారని విశ్వసనీయవర్గాలు చెబుతున్నాయి.కానీ.. మీడియాతో మాట్లాడినప్పుడు మాత్రం.. అబ్బే.. పెద్దాయన్ను కలుద్దామని వచ్చా, రాష్ట్రానికి సంబంధించిన అంశాలపైనే మాట్లాడుకున్నాం.. అంటూ మీడియాకు సెలవిచ్చారు. 'ప్రజలకు సంబంధించిన అంశాలపై మాట్లాడేందుకే మేం వచ్చాం. సెన్సేషనల్ చేయడానికే మీడియా పొత్తుల గురించి వార్తలు ఇస్తున్నది. అయినా ఎన్నికలు జరగడానికి ఇంకా ఏడాది కాలం ఉంది..' అంటూ సన్నాయి నొక్కులు నొక్కారు. ఎన్నికలకు ముందు మాత్రమే పొత్తు అంశాలు వస్తాయని పళనిస్వామి నొక్కి చెప్పారు. 'పొత్తుల గురించి మాట్లాడటానికి ఎన్నికల తేదీలను ప్రకటించారా? 2019లోగానీ,



2021లోగానీ మేం కూటమి గురించి ఎన్నికల ముందు మాత్రమే మాట్లాడుకున్నాం. కూటమి, సిద్ధాంతం వేరు. మా సిద్ధాంతంలో మార్పులేదు. కూటమికి అప్పటి పరిస్థితులు మాత్రమే ఆధారంగా ఉంటాయి. ఆ పరిస్థితులే కూటమిని నిర్ణయిస్తాయి. ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం ఉంది' అని పళనిస్వామి చెప్పారు.తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్‌తో సంబంధం ఉన్న ఈడీ కేసు విషయంలో హోం మంత్రితో చర్చలు జరిపినట్టు మాజీ సీఎం చెప్పారు. ఈ విషయంలో లోతుగా విచారణ చేపట్టాలని అమిత్‌షాను కోరినట్టు తెలిపారు. 'తమిళనాడుకు సంబంధించిన వివిధ అంశాలపైనా చర్చించాం. జాతీయ విద్యావిధానం భాషా సూత్రం పైనా, నిధుల విడుదల, రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి తదితర అంశాలూ చర్చకు వచ్చాయని తెలిపారు. 2023లో కూటమి విచ్ఛిన్నమైన దగ్గర నుంచీ బీజేపీ, అన్నాడీఎంకే పార్టీలు తమిళనాడులో ప్రత్యర్థి పక్షాలుగా ఉన్నాయి. 2021 అసెంబ్లీ ఎన్నికల సమయంలో రెండు పార్టీలు చేతులు కలిపాయి. ఆ సమయంలో బీజేపీ నాలుగు సీట్లను గెలుచుకోగలిగింది. 2016లో పార్టీ అధినేత్రి జయలలిత మరణానంతరం బీజేపీకి అన్నాడీఎంకే దగ్గరయింది. తాజాగా మరసారి రెండు పార్టీల మధ్య పొత్తు చిగురించే అవకాశాలు ఉన్నాయన్న వార్తలు, పళనిస్వామి పలు కీలక డిమాండ్లను అమిత్‌షా ముందు ఉంచడం వంటి పరిణాల నేపథ్యంలో అన్నామలై అమిత్‌షాతో ఏం చర్చిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

# కడప జడ్‌పి చైర్మన్‌గా రామగోవిందురెడ్డి




కడప,కడప జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ గా బి.మఠం మండలానికి చెందిన జడ్పిటిసి ముత్యాల రామగోవిందు రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జడ్పీ చైర్మన్ ఎన్నికకు జెడ్పీ హాలులో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికల అధికారిగా కలెక్టర్ శ్రీధర్ వ్యవహరించారు. చైర్మన్ పదవికి ఒక్క నామినేషన్ మాత్రమే రావడంతో జడ్పీ చైర్మన్‌గా రామగోవిందరెడ్డిని ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీధర్ ప్రకటించారు. ఏకగ్రీవంగా ఎన్నికై– చైర్మన్ కు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, రామచంద్రారెడ్డి, గోవింద్ రెడ్డి, ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి, డాక్టర్ సుధా, మాజీ ఎమ్మెల్యే రవీంద్రారెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, జెడ్పి సీఈఓ ఓబులమ్మ, జడ్పిటిసిలు చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ చైర్మన్ పదవికి నామినేషన్ ఒకటి మాత్రమే రావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించామన్నారు. చైర్మన్ అభ్యర్థిని ఇద్దరు జెడ్పిటిసిలు బయపు రెడ్డి, ప్రసాద్ ప్రతిపాదించారని తెలిపారు. చైర్మన్ పదవికి మరొక ప్రతిపాదన అందలేదని చెప్పారు. కోరం పూర్తిగా ఉందని పేర్కొన్నారు. వైయస్సార్ కడప ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ గా రామ గోవిందు రెడ్డిని ఎన్ని–కై–నట్లు– ప్రకటించామని పేర్కొన్నారు. వేదిక పైకి ఆహ్వానించి ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. కడప డిఎస్పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో సీఐలు, ఎస్సైలు, పోలీసులను మోహరించారు.

# ఆహారధాన్యాల దిగుమతులు ..దేశీయంగా రైతుకు సవాల్

న్యూఢిల్లీ, దేశంలో ఆహర ధాన్యాల దిగుమతులపై దృష్టి సారించాలి. అంతేగాకుండా సమీక్షించుకోవాలి. మనదేశంలో అన్నిరకాల ధాన్యం పండుతున్న దిగుమతులు చేసుకోవడం, ఇక్కడి రైతులకు భరోసా లేకుండా చేయడం సరికాదు. అలాగే ప్రజలకు కూడా సరసమైన ధరలకు ఆహారా ధాన్యలు దక్కడం లేదని గుర్తించాలి. రైతులను ప్రోత్సహించడం ద్వారా అన్నిరకాల పంటలు పండించే అవకాశం ఉన్న భూములను ఉపయోగించుకోవాలి. రైతులను ప్రోత్సహిస్తే అన్నిరకాలు పంటలు పండిస్తారు.అందుకు మన భూములు అనుకూలంగా ఉన్నాయి.గతంలో రికార్డు స్థాయిలో 97 మిలియన్ టన్నుల గోధుమ ఉత్పత్తి అయిన నేపథ్యంలో, కేవలం 8 లక్షల టన్నుల గోధుమలను ఉక్రెయిన్, రష్యా నుంచి జీరో డ్యూటీతో దిగుమతి చేయడం ఆర్థికంగా అర్థరహితం. రైతులు గిట్టుబాటు ధర లేక ఉల్లిపాయలను వీధుల్లో పారేసిన ఘటనలు ఇంకా మనం మర్చిపోలేదు. ఇదిలా ఉండగా, గతంలో పండుగల సమయంలో ప్రభుత్వం 3 లక్షల టన్నుల చక్కెరను 25 శాతం డ్యూటీని తగ్గించి మరీ దిగుమతి చేసుకునేందుకు అనుమతించింది. పప్పు ధాన్యాలు దేశంలో విరగపండిన సమయంలో అది జరిగిందని నివేదిక వివరించింది. దీనితో ధరలు పడిపోయి, రైతులు అత్యంత చౌకగా తమ ఫలసాయాన్ని అమ్ముకోవలసి వచ్చింది.ఒక్క శనగ పప్పు మినహా మిగిలిన పప్పు ధాన్యాలు అన్నింటిపై రైతులకు లాభంలో మార్జిన్ 30 శాతం పడిపోయింది. ఇదే తరహా ధరలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. దేశంలో ఈసారి పండిన పెసర, కందిపప్పుకు కొనుగోలుదారులు లభ్యం కావడం లేదు. హోల్ సేల్ ధరలు పెరగకపోవడంతో పరిస్థితి ఆశాజనకంగా లేదు. భారత దేశం ఇప్పటికే లక్షల టన్నుల పప్పు ధాన్యాలను మొజాంబిక్ నుంచి దిగుమతి చేసుకునేందుకు ఒప్పందంపై సంతకాలు చేసింది. రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా నుంచి పప్పు ధాన్యాలు, నూనె గింజలను దిగుమతి చేసుకునేందుకు సంప్రదింపులు జరుపుతోంది. అమెరికా



వ్యవసాయ శాఖ భారత్ సోయాబీన్ దిగుమతులను పెంచుకోవాలని సూచించడంతో, వంట నూనెల దిగుమతులపై పెంచిన సుంకాన్ని గణనీయంగా తగ్గించడమంటే, వ్యవసాయ ఔట్‌సోర్సింగ్ అనేది మినహాయింపుగా కాక విధానమైపోయింది. ఇది మన ఆహార స్వయం పోషకత్వానికే కాదు కోట్లాది సన్నకారు రైతుల జీవనోపాధికి ముప్పుగా పరిణమించింది. ఇలాంటి విధానాలను సమీక్షించుకోవాల్సిన సమయంఉంది. అప్పుడేరైతులకు మేలు జరుగుతుంది. ఆహారాన్ని దిగుమతి చేసుకోవడం అంటే నిరుద్యోగాన్ని దిగుమతి చేసుకోవడమే అన్న వాదనలో వాస్తవం గ్రహిచాలి. చౌకైన దిగుమతులను అనుమతించడమంటే, వ్యవసాయం నుంచి రైతులను బలవంతంగా బయిటకు పంపడమే. పంటలు దిగుబడులు సమయంలో దిగుమతులు వెల్లవలా వచ్చిపడటాన్ని ఎలా సమర్ధించుకుంటారు. అందువల్ల ధాన్యం ఉత్పత్తి, దిగుమతులు, ఎగుమతులు తదితర అంవాలపై స్పష్టమైన వ్యయసాయ విధానం రూపొందించుకుటే తప్పమనం సంక్షోభం నుంచి బయటకురాలేం.

# అమెరికాతో ఆ బంధం ముగిసింది..ఇక ప్రతి చర్య తప్పదు : కెనడా!

సెంట్రల్ డెస్క్:ఫెడరల్ ఉద్యోగుల పనితీరు గురించి నివేదిక కోరుతూ గత నెలలో మస్క్ పంపిన మెయిల్ తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ట్రంప్ విధేయులను ఫెడరల్ HR ఏజెన్సీలో తాజాగా నియమించారు.ఫెడరల్ ఉద్యోగుల పనితీరు గురించి నివేదిక కోరుతూ గత నెలలో మస్క్ పంపిన మెయిల్ తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ట్రంప్ విధేయులను ఫెడరల్ HR ఏజెన్సీలో తాజాగా నియమించారు. గత వారం పనితీరుకు సంబంధించిన ఐదు ముక్కల్లో వివరణ ఇవ్వవాలని కోరుతూ ఫిబ్రవరిలో మస్క్ మెయిల్ పంపడం అధికారులకు షాక్ ఇచ్చింది. ట్రంప్ విధేయలుగా ముద్రపడ్డ బిల్లీ లాంగ్, గతంలో సహాయకుడిగా పనిచేసిన డగ్లస్ హూల్వర్‌లను ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ లో సీనియర్ సలహాదారులుగా నియమించారు. ప్రభుత్వంలో పారదర్శకత, ఆర్థిక దుర్వినియోగాన్ని అరికట్టేందుకు గవర్నమెంట్ ఆఫ్ ఎఫిషియెన్సీ (డోజ్)ను ఏర్పాటుచేసిన ట్రంప్.. దాని బాధ్యతలను మస్క్‌కు అప్పగించారు. దీని ద్వారా ఉద్యోగుల పనితీరును మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నారు.రాయిటర్స్ ప్రకారం.. ఈ నెల ప్రారంభంలోనే బిల్లీ లాంగ్, హూల్డర్లు బాధ్యతలు స్వీకరించారు. ఉద్యోగులకు పంపిన మెయిల్‌ను ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేసిన మస్క్.. తన లేఖకు స్పందించని ఉద్యోగులను తొలగిస్తామని హెచ్చరికలు జారీ చేసిన సంగతి తెలిసిందే.దీంతో ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ట్రంప్ క్యాబినెట్‌లో కూడా దీనిపై చర్చ జరిగింది. వైట్‌హౌస్ అధికారులు ఈ మెయిల్‌ను ఆమోదించలేదు. ఈ నేపథ్యంలో తాను అనుకున్నది సాధించడానికి OPMలో తన విధేయులైన లాంగ్,హూ ల్వర్ నియమించినట్లు తెలిపింది.దీనిపై మస్క్‌తో పాటు హూల్వర్, లాంగ్ ఇప్పటి వరకూ స్పందించలేదు. అయితే, అధ్యక్షుడి ఎజెండాను అమలు చేయడానికి యంత్రాంగం కట్టుబడి ఉందని వైట్‌హౌస్ ప్రతినిధి వెల్లడించారు.



జనవరి 20న రెండోసారి ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత.. ప్రభుత్వ విభాగాల్లో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే మస్క్ సాయం తీసుకుంటున్నారు. అయితే, ప్రభుత్వ పాలనలో మస్క్ జోక్యం పెరిగిపోయిందనే ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మస్క్ ఆడిందే ఆట.. పాడిందే పాటగా ఉందని, ఆయన చేతిలో ట్రంప్ కీలుబొమ్మగా మారిపోయాడని ప్రత్యర్థులు దుయ్యబడుతున్నారు. అయితే, మస్క్ మెయిల్‌కు స్పందించాల్సిన అవసరం లేదంటూ ఎఫ్‌బీఐ చీఫ్ కాష్ పటేల్ తన ఉద్యోగులకు స్పష్టం చేశారు.ఎఫ్‌బీఐ సిబ్బందికి సమాచారం కోరుతూ యూఎస్ ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ నుంచి ఈ–మెయిల్ వచ్చి ఉండొచ్చు... సంస్థ ఉద్యోగుల సమీక్ష ప్రక్రియకు ఎఫ్‌బీఐ డైరెక్టర్ కార్యాలయం బాధ్యత వహిస్తుంది... %ఖీదీ×% విధానాలకు అనుగుణంగా సమీక్షలను నిర్వహిస్తుంది.. ఒకవేళ మరిన్ని వివరాలు అవసరమైతే మిమ్మల్ని మేము సమన్వయం చేసుకుంటాం.. ప్రస్తుతానికి మెయిల్స్‌కు స్పందించవద్దు.." అని కాష్ పటేల్ ఎఫ్‌బీఐ ఉద్యోగులకు పంపిన మెయిల్‌లో తెలిపారు.

# పరిశ్రమల స్థాపనను అడ్డుకుంటున్న విపక్షం



హైదరాబాద్, తెలంగాణ అసెంబ్లీ సమావేశాల చివరి రోజున సభలో తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ఐటీ–, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో మాట్లాడుతూ, ప్రతిపక్షాలు రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణాన్ని రూపొందించే ప్రయత్నంలో ప్రభుత్వంపై అవరోధాలు సృష్టించేందుకు ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. వికారాబాద్ జిల్లాలోని లగచర్ల ఘటనపై శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఆ ఘటన వెనుక బీఆర్ఎస్ నేతలే ఉన్నారని, రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను రెచ్చగొట్టి భూసేకరణను అడ్డుకున్నారని అన్నారు. ఫార్మా పరిశ్రమల ద్వారా వేలాది ఉద్యోగాలు లభిస్తాయని తెలిసినా, ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేసేందుకు ప్రతిపక్షాలు అభివృద్ధి ప్రాజెక్టులను అడ్డుకుంటు–న్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంపై ప్రతిపక్ష కాంగ్రెస్ హయాంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒకదాని తర్వాత ఒకటి నెరవేర్చుతున్నామని, అయితే ప్రతిపక్షాలు ప్రభుత్వం ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించడం విడ్డూరంగా ఉందని శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కుదరకుండా ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని ఆయన ఆరోపించారు. అసెంబ్లీలో మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ఈ అంశంపై స్పందిస్తూ, బీఆర్ఎస్ హయాంలో ఫార్మాసిటీ– కోసం రైతుల భూములను బలవంతంగా లాక్కొన్న విషయాన్ని గుర్తుచేశారు.

# ఢిల్లీ లిక్కర్ కన్నా ఎపి లిక్కర్ అతిపెద్దది

అమరావతి,లిక్కర్ స్కాంపై ఎక్సైజ్ జ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కీలక వ్యాఖ్యలు చేశారు.. ఏపీలో వైసీపీ హయాంలో ఐదేళ్లపాటు లిక్కర్ స్కామ్ జరిగిందన్న ఆయన.. ఇది జగమెరిగిన సత్యం.. ఢిల్లీ లిక్కర్ స్కామ్.. ఏపీ లిక్కర్ స్కామ్ ముందు పీనట్స్ అంత ఉందని పేర్కొన్నారు.. లిక్కర్ స్కామ్ అతి పెద్ద స్కామ్ అని మొదటినుంచి మేం చెబుతున్నాం.. వైసీపీ నుంచి బయటకు వచ్చి మా పార్టీ నుంచి గెలిచిన ఎంపీ లావు పార్లమెంట్ లో చెప్పారు.. ఇదే విషయంపై కేంద్ర హోంమంత్రికి వినతి పత్రం కూడా ఇచ్చారని తెలిపారు.. విజయసాయి రెడ్డి కూడా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి లిక్కర్ స్కామ్ లో వైఎస్ జగన్ ఏజెంట్ గా ఉన్నాడని చెప్పారన్న ఆయన.. వాళ్ల నాయకులే ఇదంతా చెబుతున్నారు.. లిక్కర్ లో ప్రతి దశలో స్కామ్ జరిగిందని ఆరోపించారు..రాష్ట్రం ఈ స్కామ్ వల్ల వేల కోట్ల ఆదాయం కోల్పోయిందన్నారు మంత్రి కొల్లు.. దీనివల్ల పక్క రాష్ట్రాలు బాగుపడ్డాయన్న ఆయన.. 99 వేల కోట్లు– నగదు లావాదేవీలు జరిగాయి.. లిక్కర్ స్కామ్ పై సీఐడీ, సిట్ విచారణ జరుగుతోందన్నారు.. మరోవైపు, బియ్యం కేసు ఇంకా విచారణ దశలో ఉందని పేర్ని నాని గుర్తు పెట్టు–కోవాలని సూచించారు.. ముందస్తు బెయిల్ వచ్చిందని ఏది పడితే అది వాగితే పేర్ని నానికి బాగోదని వార్నింగ్ ఇచ్చారు.. నాసిరకం బ్రాండ్స్ వల్ల అనేక మంది చనిపోయారు.. సరైన సమయంలో అందరూ అరెస్ట్ అవ్వక తప్పదని పేర్కొన్నారు మంత్రి కొల్లు రవీంద్ర.. కాగా, ఏపీ లిక్కర్ స్కామ్‌పై పార్లమెంట్‌లో ప్రస్తావించిన ఎంపీ

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com